
శుక్రవారం 17 జనవరి 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

పదే పదే..
అవే అబద్ధాలు!
సాక్షి ఎడిటర్
వర్ధెల్లి మురళి అబద్ధాల
కుతంత్రం -10

2

# పసుపు సైన్యం @ కోటి

◆ 1,00,52,598 సభ్యత్వాలతో చరిత్ర తిరగరాసిన తెలుగుదేశం పార్టీ
◆ లక్ష సభ్యత్వాల మార్క్ దాటిన 11 నియోజకవర్గాలు
◆ 50 వేల సభ్యత్వాల మార్క్ దాటిన 105 నియోజకవర్గాలు
◆ అగ్రస్థానంలో నెల్లూరు సిటీ, తరువాత ఆత్మకూరు
◆ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి సారథి నారా లోకేష్ విప్లవాత్మక అడుగులు
◆ ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు
◆ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌తో ఒప్పందం

2 లో





కోటిమంది కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా ఒప్పందంపై ఇన్సూరెన్స్ కంపెనీతో నారా లోకేష్ ఎంవోయూ (ఫైల్)

కోటి దాటిన సభ్యత్వాలతో..

# కొత్త చరిత్ర!

● ఇది టీడీపీ కార్యకర్తల సత్తా
● పార్టీకి బలం, బలగం మీరే
● టీడీపీకి కార్యకర్తే అధినేత
● భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
● కార్యకర్తలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ

అమరావతి (చైతన్యరథం): పసుపు జెండా పవర్.. పసుపు సైన్యం సత్తా.. కలిస్తే కోటి సభ్యత్వాలు. రికార్డులు సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా టీడీపీ కార్యకర్తలకే సాధ్యం. కోటికి పైగా సభ్యత్వాలతో సభ్యత్వ నమోదును సూపర్ హిట్ చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సిబ్బందికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధన్యవాదాలు తెలియచేశారు. చాలా నియోజకవర్గాల్లో లక్షకుపైగా సభ్యత్వాలు అయ్యాయంటే చిన్న విషయం కాదు. ఇప్పుడు సభ్యత్వం తీసుకోవడానికి ఓటర్ కార్డు నెంబర్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అంటే.. సభ్యత్వం తీసుకునేవారు కచ్చితంగా ఓటర్ అయి ఉండాల్సిందే. బోగస్ సభ్యత్వాలకు అవకాశమే లేదు. ఈ సారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూర్తి స్థాయిలో పర్యవేక్షించి కొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో కోటి సభ్యత్వాల మార్క్ దాటిన సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి లోకేష్ బహిరంగ లేఖ రాశారు.




పూర్తి లేఖ 3వ పేజీలో...

# నేడు కేబినెట్ భేటీ

❑ 'సూపర్ సిక్స్' హామీల అమలుపై కీలక చర్చ
❑ ప్రాజెక్టుల భూముల కేటాయింపుపైనా ముందుకే..
❑ సీఎం దావోస్ పర్యటనపైనా చర్చించే అవకాశం

- వివరాలు 5 లో..

# టార్గెట్.. 2.4 మిలియన్ డాలర్లు




◆ 15 శాతం వృద్ధి రేటు దిశగా అడుగులు
◆ గతేడాదితో పోలిస్తే.. 4.03 శాతం వృద్ధి అదనం
◆ ఏపీని బలమైన ఆర్థిక వ్యవస్థగా మారుస్తా
◆ లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల అమలు
◆ గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టించింది
◆ ఇప్పుడిప్పుడే అవన్నీ గాడిన పడుతున్నాయి
◆ వెల్త్, హెల్త్, హ్యాపీ ఏపీ.. మా ప్రభుత్వ నినాదం
◆ పీ-4ద్వారా పేదల జీవన ప్రమాణాల పెంపు
◆ రేపు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం
◆ ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటన
◆ వృద్ధి రేటుపై సీఎం పవర్ ప్రజెంటేషన్

4 లో

# ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

• రక్తదానం, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి
• టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



8 లో

ప్రతి మూడో శనివారం

# స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్

రేపు మైదుకూరులో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

7 లో



# విశాఖ ఉక్కుకు మళ్లీ వెలుగులు!

• ఫలించిన సీఎం చంద్రబాబు ప్రయత్నాలు
• సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ
• భారీ ఉద్దీపన ప్యాకేజీకి కేంద్రం నిర్ణయం
• రూ.11,500 కోట్ల నిర్వహణ వ్యయం ఇచ్చేందుకు సిద్ధం
• నేడు కేంద్రమంత్రి కుమారస్వామి ప్రకటించే అవకాశం
• గతంలో ప్రైవేటీకరణ యత్నాలు అడ్డుకోని జగన్

8 లో



చైతన్యరథం

# పసుపు సైన్యం @ కోటి

- 1,00,52,598 సభ్యత్వాలతో చరిత్ర తిరగరాసిన తెలుగుదేశం పార్టీ
- లక్ష సభ్యత్వాల మార్క్ దాటిన 11 నియోజకవర్గాలు
- 50 వేల సభ్యత్వాల మార్క్ దాటిన 105 నియోజకవర్గాలు
- అగ్రస్థానంలో నెల్లూరు సిటీ, తరువాత ఆత్మకూరు
- కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి సారథి నారా లోకేష్ విప్లవాత్మక అడుగులు
- ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు
- యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్‌తో ఒప్పందం

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది అక్టోబర్ 26న టీడీపీ అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వాలు తీసుకున్న వారి సంఖ్య కోటి మార్క్‌ను దాటి చరిత్రను తిరగరాసింది. 1,00,52,598 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు. రాష్ట్రంలో 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కును దాటాయి.



105 నియోజకవర్గాలు 50వేల సభ్యత్వాల మార్కును దాటాయి. కోటి మంది సభ్యులతో తెలుగుదేశం పార్టీ అతి పెద్ద కుటుంబంగా అవతరించింది.

టెక్నాలజీ అనుసంధానంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం సులభమైంది. ప్రజలు స్వయంగా సభ్యత్వ నమోదు చేసుకునే సౌలభ్యం కల్పిస్తూ వారు ఎక్కువగా వినియోగించే ప్లాట్ ఫామ్స్‌తో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంత పెద్ద సక్సెస్ కావడానని ప్రధాన కారణం. టెక్నాలజీ వినియోగం ద్వారా పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో ఎవరు కష్టపడి పనిచేస్తున్నారో పార్టీ అధిష్ఠానానికి స్పష్టంగా తెలుస్తుంది. తద్వారా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చేప్పుడు ప్రాధాన్యత లభిస్తుంది. పనిచేసే వారికే ప్రాధాన్యత అని లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వ నమోదులో తాము చేసిన కష్టానికి గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేష్ ఎక్కువ సభ్యత్వాలు చేసిన కార్యకర్తలతో మాట్లాడి అభినందించడం, ప్రోత్సహించడం ఈ సక్సెస్‌కు ప్రధాన కారణం.

### టాప్ టెన్

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడి మరీ రికార్డులు సృష్టించారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కు దాటాయి. టాప్ టెన్‌లో నెల్లూరు సిటీ 1,49,270, ఆత్మకూరు 1,48,802, పాలకొల్లు 1,48,559, రాజంపేట 1,45,766, కుప్పం 1,38,446, ఉండి 1,21,527, గురజాల 1,11,458, వినుకొండ 1,06,867, మంగళగిరి 1,06,145, కళ్యాణదుర్గం 1,01,221, కొవ్వూరు 1,00,473 నియోజకవర్గాలు ఉన్నాయి.

### లైఫ్ టైమ్ మెంబర్షిప్

రూ. లక్ష చెల్లించి తీసుకునే శాశ్వత సభ్యత్వాలకు కూడా పెద్ద ఎత్తున స్పందన లభించింది. మంగళగిరి - 145, ఆత్మకూరు - 137, వినుకొండ - 79, గంగాధర నెల్లూరు - 62, తణుకు - 60 నియోజకవర్గాలు టాప్ ఫైవ్‌లో నిలిచాయి.

### కార్యకర్తల సంక్షేమం

కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా భావిస్తుంది. వారి సంక్షేమానికి భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసి..టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నడిపిస్తున్నారు. కార్యకర్తలు..వారి కుటుంబసభ్యుల విద్య, వైద్యం, వివాహం, ఆర్థిక అవసరాలలో ఆదుకుంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రమాదంలో కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబానికి ప్రమాదబీమా అందించి ధీమా కల్పిస్తున్నారు.

టీడీపీ కార్యకర్తల బాగోగులు చూసుకునే బాధ్యత లోకేష్‌కు అప్పగిస్తున్నామని 2014 మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. నాటి నుంచి నేటివరకూ కార్యకర్తల పెన్నిధిగా వ్యవహరిస్తున్న లోకేష్ సంక్షేమనిధితో వారిని ఆదుకుంటున్నారు. ఇప్పటివరకు 2500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం చేశారు. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5,164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించారు. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేశారు. రూ.100తో సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ వెల్ఫేర్ వింగ్ అవిశ్రాంతంగా పని చేస్తోంది. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలుగా రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించారు. చదువు పూర్తయిన వారికి ఉపాధి..ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నారు.

ప్రస్తుతం అదే రూ.100తో తీసుకున్న సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచారు. కోటి మందికి ప్రమాద బీమా కల్పిస్తూ నారా లోకేష్ సమక్షంలో.. యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీతో తెలుగుదేశం పార్టీ ఒప్పందం చేసుకుంది.

# పదే పదే.. అవే అబద్ధాలు!

## సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం -10

12.1.2025 ఆదివారం అవినీతి పుత్రిక సాక్షిలో మరో అబద్దాల దండకం రాశారు. "ఏడు మాసాలలో చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయలేదు. పైగా అన్ని రంగాలలో వైఫల్యం! వాటినుంచి దృష్టి మళ్లించేందుకు నెలకొకసారైనా ఒక పెద్ద డైవర్షన్‌ను రంగంలోకి దించుతున్నా"రని వర్ధెల్లి మురళి.. రాసిన అబద్ధమే ప్రతివారం మళ్లీమళ్లీ రాస్తున్నారు. జగన్ అవలక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి రాసిన అబద్ధమే వందసార్లు రాయడం సాక్షి నైజం. కొందర్ని కొంతకాలం మాత్రమే మోసం చేయవచ్చుగాని ఎల్లకాలం మోసం చేయడం సాధ్యంకాదని చరిత్ర రుజువు చేసింది. కుల, మత, ప్రాంతీయ చిచ్చుపెట్టి, కోడికత్తి శీనుతో లబ్ధి, వివేకాను హత్య చేయించి 'నారాసుర రక్తచరిత్ర' అంటూ అబద్ధాల హెడ్డింగ్‌లు పెట్టి, తునిలో కుట్రలు చేసి రైలు బోగీలకు మంటలుపెట్టి, వైఎస్ బిడ్డనంటూ సెంటిమెంట్ కొల్లగొట్టి అధికారం చేపట్టారు. చంద్రబాబు పాలనపై వ్యతిరేకత లేకపోయినా వైఎస్ బిడ్డకు ఒక్క ఛాన్స్ ఇచ్చి చూద్దామని ఓట్లు వేసి అధికారం కట్టబెట్టారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు కొట్టేసిన విషయం ప్రజలకు తెలిసివున్నా.. దాన్ని పక్కనబెట్టి వైఎస్ అకాల మరణం తో ఏర్పడి ఉన్న సానుభూతితో, కేసీఆర్, బీజేపీ తోడ్పాటుతో 2019లో అధికారంలోకి వచ్చారుగాని.. చంద్రబాబు పాలనా వైఫల్యంతో కాదు.

తన గొప్పతనం వల్లే అధికారానికొచ్చానని, తన దోపిడీని, నేరాల్ని ప్రజలు ఎల్లకాలం గుర్తుపెట్టుకోరని జగన్ ముఠా భ్రమపడ్డారు. దోపిడీ డబ్బుతో, దౌర్జన్యాలు, అబద్ధాలతో 175/175 సీట్లు గెలుస్తామని విర్రవీగారు. నాయకులకన్నా ప్రజలు తెలివైనవాళ్లని మరిచారు. తండ్రి పాలనను అడ్డంపెట్టుకొని దోపిడీ, నేరాలు చేసిన పంథాలోనే ముఖ్యమంత్రిగా కూడా అలాగే చేశాడు. పది ఇచ్చి వంద కొట్టేసిన మోసకారితనాన్ని పేదలు అర్థం చేసుకున్నారు. అభివృద్ధిని విధ్వంసం చేసిన తీరును వ్యాపార, పారిశ్రామిక, మధ్యతరగతి ప్రజలు అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. టెర్రరిస్టు పాలనను, ప్రకృతి వనరుల దోపిడి, ప్రభుత్వ ఖజానా దోపిడీని ప్రజాస్వామికవాదులు, ప్రతిపక్షాలు, ప్రజలు, మీడియా సంస్థలు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ప్రత్యక్షంగా చూశారు. ఒక్కఛాన్స్ ఇచ్చి మోసపోయామని, దోపిడీ... నేరాల పంథాను జగన్ విడనాడడని గ్రహించి ప్రజలు 11సీట్లకే పరిమితం చేశారు.


ఓటమిపై సరైన ఆత్మ విమర్శ చేసుకుంటే ఎప్పటికో ఒకప్పటికి బాగుపడతారు. అది చేయకుండా ఆత్మస్తుతి, పరనిందతో తిరిగి అధికారానికొస్తామనుకుంటే అది భ్రమే అవుతుంది. వైసీపీకి మనుగడ కూడా ఉండదు. దోపిడీ, నేరాలు, అబద్ధాలు, విద్వేషాలపై ఆధారపడే నేతల భవిత -తాటాకుమంట లాంటిదే.

ఏడు మాసాలలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చలేదనేది అబద్ధం. జగన్ మొదటి ఏడు నెలల పాలనలో నవరత్నాల మేనిఫెస్టో హామీల్లో మూడు హామీలు మాత్రమే అమలు చేశారు. మద్యనిషేదం హామీపై మాట తప్పి మడమ తిప్పాడు. పైగా మద్యం రేట్లు విపరీతంగా పెంచి రూ.లక్ష కోట్ల పేదల సంపాదనను దోచుకున్నారు. నాశిరకం మద్యంపోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు చెడగొట్టారు. నాసిరకం మద్యం మహమ్మారికి 30వేల పేదల ప్రాణాలు పోయి.. మహిళలు మంగళసూత్రాలు మంటగలిశాయి. మొదటి ఏడు మాసాల్లో జగన్ పెంచిన పింఛను రూ.250 మాత్రమే. అందులోనూ అనర్హులైన వైసీపీవారికి పింఛన్లు ఇచ్చి నిజమైన పేదలకు పింఛన్లు ఇవ్వలేదు. చంద్రబాబు ఒకే దఫా రూ.1000ల పింఛన్ పెంచారు. జగన్ రైతు భరోసా రూ.12,500 ఇస్తానని హామీ ఇచ్చి దాన్ని రూ.7,500లకే కోత కోశారు. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేశారు. డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చి డీజిలు, పెట్రోల్ రేట్లు పెంచి, విపరీతంగా పోలీసు జరిమానాలు వేసి వారి వద్ద లక్షలు కొట్టేశారు. ఇలా నవరత్నాలను నవ మోసాలు చేశారు. జగన్ తన మేనిఫెస్టోలో అమలు చేసింది 15 శాతం మాత్రమే. పైగా అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, పసుపు-కుంకుమలాంటి 120 చంద్రన్న సంక్షేమ పథకాల్ని రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించారు. ఈ అన్యాయాల్ని ప్రశ్నించిన వందలాది పేదల్ని హత్య చేశారు. వేలాదిమందిని జైళ్లపాలు చేశారు. జగన్ పాలనా వైఫల్యాలు, దోపిడీల డైవర్షన్ కోసం చంద్రబాబును అక్రమ కేసుతో జైలు పాలు చేశారు. వివేకా గొడ్డలిపోటును డైవర్షన్ కోసం గుండెపోటు అని సాక్షి టీవీలో స్క్రోలింగ్ ప్రసారం చేశారు. చివరకు 'నారాసుర రక్తచరిత్ర' అని సాక్షిలో హెడ్ లైన్ పెట్టి అబద్ధాలు రాశారు. దోపిడీదారులకు, నేరస్తులకు, అసమర్థ పాలకులకు డైవర్షన్ రాజకీయాల అవసరం ఉంటుంది గాని, అభివృద్ధి.. సంక్షేమానికి, సమర్థ నాయకత్వానికి బ్రాండ్ అయిన చంద్రబాబుకు ఎందుకు ఉంటుంది?

గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాని దివాలా తీసినా, వ్యవస్థలన్నీ విధ్వంసమైవున్నా.. తన సమర్థత, ప్రతిష్ట, కఠోర కష్టంతో చంద్రబాబు పాతాళంలో ఉన్న పరిస్థితిని ఏడు నెలల్లోనే ఒడ్డుకు చేర్చారు. పింఛన్లు భారీగా పెంచారు. ఒకటవ తేదీనే జీతాలు ఇస్తున్నారు. అన్న క్యాంటీన్లు తిరిగి తెరిచారు. 90 లక్షలకుపైగా కుటుంబాలకు ఉచిత గ్యాస్ ఇచ్చారు. ధాన్యంకొన్న 24 గంటలల్లోనే నగదు జమ చేస్తున్నారు. జగన్ పెట్టివెళ్లిన అనేక బకాయిలు తీరుస్తున్నారు. పోలవరం, అమరావతి, రోడ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. పంచాయతీలు, మున్సిపాలిటీల నిధులు డైవర్షన్ చేయకుండా ఆ సంస్థలకే కేంద్ర నిధులు ఇచ్చారు. ఇలా ఏడు మాసాల్లోనే నాలుగు వందలకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి 'డైవర్షన్' అవసరం ఎందుకుంటుంది? తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురి మరణాలకు చంద్రబాబు కారణమని ఆరోపణలు చేయడం దుర్మార్గం కాదా? అలా అయితే ఇసుక మాఫియా కోసం అన్నమయ్య ప్రాజెక్టులో గల్లంతై 33మంది, కచ్చులూరు బోటు ప్రమాదంలో 39మంది, విశాఖ గ్యాస్ లీక్ కారణంగా 13 మంది, జంగారెడ్డిగూడెం కల్తీ మద్యంతో 27మంది, తిరుపతి రుయా హాస్పిటల్‌లో గ్యాస్ సరఫరా వైఫల్యంతో 19మంది జగన్ పాలనలో మృతిచెందారు. వీటికి వర్ధెల్లి మురళి ఏం సమాధానం చెప్తారు?



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్





# కార్యకర్తే అధినేత

అమరావతి
16-01-2025

**ప్రాణసమానమైన కార్యకర్తలకు అభినందనలతో,**

విశ్వ విఖ్యాత స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారింది. సభ్యత్వం తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారు. ఊరూవాడా జై టిడిపి నినాదాలతో హెూరెత్తించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ తో సహా అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగువారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించాం. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, సిబ్బందికి శుభాకాంక్షలు.

**కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం. పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్.**

పీక మీద కత్తి పెట్టి వేరే పార్టీ అధినేతకు జై కొడితే విడిచిపెడతామని చెప్పినా జై చంద్రబాబు, జై టిడిపి అంటూ ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య గారు నాకు ప్రతి క్షణం గుర్తొస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులు ఉన్మాదుల్లా మీద పడుతుంటే మీసం మెలేసి, తొడకొట్టి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ నాకు నిత్యస్ఫూర్తి. సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు గాయాలతోనే పోలింగ్ బూత్‌లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల గారి ధైర్యం గురించి గుర్తుచేసుకున్న ప్రతిసారి నాకు గర్వంగా ఉంటుంది. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రతి గ్రామంలో ప్రాణం ఎక్కువా? పార్టీ ఎక్కువా? అంటే పార్టీనే ఎక్కువ అని జైకొట్టే చేతులు అనేకం. ఏమి ఇచ్చినా, ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపి కి మాత్రమే సొంతం. అలానే ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుంది.

అధినేత చంద్రబాబు గారు పార్టీలో ఏ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నా కార్యకర్తలతో చర్చించిన తరువాతే ప్రకటిస్తారు. కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను గౌరవించే ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమే. మంచి నిర్ణయం తీసుకుంటే పొగిడేది మీరే, ఏదైనా నిర్ణయం నచ్చకపోతే ప్రశ్నించేది మీరే. అందుకే పార్టీలో ప్రతి కార్యకర్త అధినేతే. కార్యకర్తల సంతోషమే చంద్రబాబు గారికి ఆనందం. ఆయన నాతో మాట్లాడిన ప్రతిసారి కార్యకర్తల చర్చ ఖచ్చితంగా ఉంటుంది. కార్యకర్తలకు ఉపాధి, వైద్యంతో పాటు వారి పిల్లల చదువుకు సాయం చెయ్యాలని చెబుతుంటారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా పవిత్రమైన బాధ్యత నాకు అప్పగించారు. ఇప్పటివరకు 2500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం అందించాం. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందజేసాం. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించాం. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేసాం. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు టిడిపి కార్యకర్తల సంక్షేమ విభాగం అవిశ్రాంతంగా పని చేస్తోంది. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలు రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించాం.

చదువు పూర్తయిన వారికి ఉపాధి..ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచాం. జెండా మోసే ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే నా ఎజెండా. కొన్ని నియోజకవర్గాల నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లక్షకుపైగా సభ్యత్వాలు చెయ్యడంతో పాటు లైఫ్ టైమ్ సభ్యత్వాలు కూడా ఎక్కువగా చేశారు, వారికి నా ప్రత్యేక అభినందనలు. లైఫ్ టైమ్ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. కార్యకర్తకు భరోసా ఇచ్చే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కోటి సభ్యత్వాలతో రికార్డులు బద్దలు కొట్టడంలో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు.

మీ నారా లోకేష్
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి



చైతన్యరథం

# టార్గెట్.. 2.4 మిలియన్ డాలర్లు






- 15 శాతం వృద్ధి రేటు దిశగా అడుగులు
- గతేడాదితో పోలిస్తే.. 4.03 శాతం వృద్ధి అదనం
- ఏపీని బలమైన ఆర్థిక వ్యవస్థగా మారుస్తా
- లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల అమలు
- గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టించింది
- ఇప్పుడిప్పుడే అవన్నీ గాడిన పడుతున్నాయి
- వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ.. మా ప్రభుత్వ నినాదం
- పీ-4ద్వారా పేదల జీవన ప్రమాణాల పెంపు
- 18న వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం
- ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటన
- వృద్ధి రేటుపై సీఎం పవర్ ప్రజెంటేషన్

అమరావతి (చైతన్య రథం): 2047నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రస్తుతం రూ.2.68 లక్షలుగా ఉన్న తలసరి ఆదాయం.. అప్పటికి రూ.58.14 లక్షలు అవుతుందని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని, 2047నాటికి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతిని భ్రష్టుపట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి పారిపోయేలా చేశారని చంద్రబాబు దుయ్యబట్టారు.

'ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నన్ను నమ్మారు. నేను వస్తే అభివృద్ధి జరుగుతుంది. సంపద వస్తుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి ఆదాయం పెరుగుతుంది. పిల్లల భవిష్యత్ బాగుంటుందని ఓట్లు వేసి గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు

గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. మూడు రాజధానుల పేరిట అమరావతిని సమాధి చేశారు. ఏపీ జీవనాడి పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. గత పాలనలో ఎవ్వరికీ స్వేచ్ఛ లేదు. ఇక్కడ పుట్టి పెరిగిన వారు కూడా రాష్ట్రానికి రావాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా భయపడే పరిస్థితి తీసుకొచ్చారు. విపత్కర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లే బాధ్యత ప్రజలు మాకు అప్పగించారని ముఖ్యమంత్రి అన్నారు.

## సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది

అభివృద్ధివల్ల సంపద వస్తుంది. సంపదవల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ ఆదాయం పెరిగితే దాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించి పేదరికం రూపుమాపవచ్చు. ఇది నేను నమ్మిన ఆర్థిక సిద్ధాంతం. 1995లో నేను ఐటీ అంటే అందరూ నవ్వారు. ఐటీ తీసుకొస్తే తిండిపెడుతుందా? అని ఎగతాళి చేశారు. నేడు ఐటీ మనిషిని ఎక్కడికో తీసుకెళ్తోంది. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు, 1992లో వచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని నేను మనసా వాచా నమ్మి ఆచరణలో పెట్టాను. నేను తెచ్చిన విజన్ 2020తో నేడు దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ ముందుంది.

ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కువ తలసరి ఆదాయం ఆర్జిస్తున్నారు. రెండోతరం ఆర్థిక సంస్కరణలకు నేను నాంది పలికాను. విద్యుత్‌రంగంలో సంస్కరణలు తెచ్చి రాష్ట్రానికి వెలుగులు ఇచ్చి నేను ఓడిపోయాను. ఆ విషయంలో నేను రాజీపడి ఉంటే ఓడిపోయేవాడిని కాదేమో. విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ తీసుకొచ్చాను. శంషాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులకు శ్రీకారం చుట్టాను. శంషాబాద్ ఎయిర్ పోర్టును 5 వేల ఎకరాలతో ప్రారంభించామని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. నాడు విశాలమైన రహదారులకు శ్రీకారం చుట్టాను. నేడు 14 లైన్ల వరకూ రోడ్లు వేస్తున్నారు. నాడు హైదారాబాద్‌లో 163 కిలోమీటర్ల రింగ్ రోడ్డుకు శ్రీకారం చుట్టాము. ఇవన్నీ సంపద సృష్టే. వీటివల్లే ఆదాయం పెరిగింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా...

స్వర్ణాంధ్ర -2047 విజన్ లక్ష్యంగా పనిచేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము. 2047నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారుకావాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము.
గత ఏడాదికంటే ఈ ఏడాది 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా గత ప్రభుత్వంలో అది 9.06 శాతమే ఉంది. దీనివల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అందుకే విజన్ రూపొందించి దానికి అనుగుణంగా పనిచేస్తున్నాము. టీడీపీ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. టీడీపీ అధికారంలోవుంటే రైతులకు పండుగే. ఏడు నెలల్లోనే రూ.1500 కోట్ల బకాయిలు చెల్లించాము అని ముఖ్యమంత్రి వివరించారు.

## పీ-4 గేమ్ ఛేంజర్

ఉమ్మడి రాష్టంలో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన పీ-3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. ఇప్పుడు స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను ఆవిష్కరించాం. ఇందులో పేర్కొన్న పది సూత్రాల అమలు ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ వన్ చేసేందుకు అడుగులేస్తున్నాం. వీటిలో ప్రథమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే పీ-4 కాన్సెప్ట్ (పబ్లిక్ -ప్రైవేటు- పీపుల్-పార్టనర్షిప్). దక్షిణ భారతదేశంలో జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా వృద్ధి రేటు 1.5 శాతం. దక్షిణ కొరియాలో అయితే 5 శాతం వృద్ధి ఉంది. జపాన్, చైనా, యూరప్ వంటి దేశాల్లో జనాభా తగ్గింది. జర్మనీవంటి దేశాలు ఇప్పుడు మానవ వనరులు కోసం ఎదురుచూస్తున్నాయి అని చంద్రబాబు వివరించారు.

## వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా నినాదం

ఒక వ్యక్తి ఆనందంగా ఉంటే ఆ కుటుంబం ముందుకుపోతుంది. కొన్ని కుటుంబాల్లో పిల్లలు తల్లిదండ్రులను చూసుకోలేని పరిస్థితి. నేను రూ.4 వేలు పెన్షన్ ఇవ్వడంతో ఇప్పుడు తల్లిదండ్రులను పిల్లలు చూసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ రోగులకు రూ.10 వేలు ఇచ్చాం. మంచం మీదనుంచి లేవలేని స్థితిలో ఉన్నవారికి రూ.15 వేలు ఇస్తున్నామన్నారు.

## 18న వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం

కుటుంబ వ్యవస్థవల్ల భద్రత ఉంటుంది. నేడు ఆధార్‌వల్ల ఎవరు ఏమిటో వెంటనే తెలిసిపోతోంది. పూర్తి వివరాలు వచ్చేస్తున్నాయి. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పెట్టినా, పెన్షన్ ఇచ్చినా, రైతు భరోసా ఇచ్చినా విడివిడిగా ఇస్తున్నారు. నేను వీటన్నింటినీ కుటుంబానికి అనుసంధానం చేస్తున్నాను. ఆ ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నాను. ఏదైనా విపత్తు వస్తే నేరుగా సంబంధిత ఇంటి వివరాలు వచ్చేస్తాయి. ఈనెల 18న వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుడుతున్నాము. సెల్ ఫోన్ ద్వారా ప్రజలకు అవినీతిరహితంగా 150 సేవలు అందిస్తాము. దీనివల్ల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదని చంద్రబాబు వివరించారు.

## విజన్‌తో అద్భుత ఫలితాలు

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి రూ.నాలుగు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతం చేశాం. అమెరికా సిలికాన్ వ్యాలీలో నీరులేక రూ.4 లక్షల కోట్ల ఆస్తి బూడిదయ్యింది. అందుకే నీటి భద్రత ముఖ్యం. పోలవరం పూర్తయ్యే నాటికి గోదావరి పెన్నా నదుల అనుసంధానం చేస్తాము. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళు_న్నాము. గత ఐదేళ్లు గుంతల రోడ్లుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆరు నెలల్లోనే రోడ్లు వేశాం. సంక్రాంతికి ఇంటికి వెళ్లిన వారందరూ రోడ్లను చూసి సంతోషం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.


చైతన్యరథం

# చంద్రబాబును కలిసిన క్రికెటర్ నితీష్

## సీఎం చేతులమీదుగా రూ.25 లక్షలు - త్వరలో ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో గురువారం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ సానా సతీష్, టీం ఇండియా క్రికెటర్ కె.నితీష్‌కుమార్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ ప్రకటించిన రూ.25 లక్షల చెక్కును నితీష్‌కు అం దజేశారు. అతి త్వరలో ఇంటి స్థలం కేటాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులకు అండగా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, మరింతగా రాణించేందుకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు. నితీష్ భవి ష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో తొలి టెస్టులోనే నితీష్ సెంచరీ చేసి ఆకట్టుకున్న విషయం తెలి సిందే. కాగా సీఎం చంద్రబాబు, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్‌కు నితీష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



### నితీష్‌కు కేశినేని సత్కారం

అంతకుముందు నితీష్ విజయవాడ గురునానక్ కాలనీలో కేశినేని శివనాథ్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌తో కలిసి నితీష్‌కు కేశినేని సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరించారు.

ఈ సందర్భంగా నితీష్ ను అభినందించిన కేశినేని ఏపీలోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రికెట్‌లో రాణించాలను కునే ఎంతోమంది క్రీడాకారులకు నితీష్ స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. ఏపీ నుంచి ఏసీఏ తరపున మరింత మంది క్రికెటర్లు ఇండియా టీమ్, ఐపీఎల్‌లో ఆడేందుకు ఏసీఏ అధ్యక్షుడు కేశినేని ఎంతగానో కృషి చేస్తున్నారని నితీష్ ప్రశంసించారు. యంగ్ క్రికెట ర్లకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ ఉపాధ్య క్షుడు పి.వెంకట రామప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, ఏసీఏ కౌన్సిలర్ దంతు గౌరు విష్ణుతేజ్, కె.ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

# విజయతీరాలవైపు పయనించు

## యువ క్రికెటర్ నితీష్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి (చైతన్య రథం): ప్రపంచ యువనికపై భారత్‌కు గర్వకారణంగా క్రికెటర్ నితీష్ నిలిచాడని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును క్రికెటర్ నితీష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'అసాధారణ ప్రతిభావంతుడైన యువ క్రికెటర్ ఎన్‌కె రెడ్డిని కలవడం ఆనందంగా ఉంది. క్రికెట్‌లో భారత్ తరపున ప్రపంచ వేదికపై మెరుస్తున్న తెలుగు జాతి స్టార్ నితీష్. అతను ఉన్నత శిఖరాలు చేరడానికి తల్లిదండ్రులు అందించిన మద్దతును అభినందించకుండా ఉండలేం. నితీష్ మరెన్నో శతకాలు సాధించాలని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అంటూ పేర్కొన్నారు.



# యంగ్ టాలెంట్‌కు సీఎం అభినందనలు

## చంద్రబాబును కలిసిన యువ సైంటిస్ట్ రమేష్



అమరావతి (చైతన్య రథం): ఇస్రో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఆలిండియా 9వ ర్యాంకు సాధించి సైంటిస్ట్‌గా ఎంపికైన తెలుగు యువకుడు జడగం రమేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురువారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ తండ్రి శ్రీనివాసులు డ్రైవర్‌గా, తల్లి రామలక్ష్మి టైలర్‌గా పనిచేస్తూ కష్టపడి చదివించారని తెలుసుకున్న ముఖ్యమంత్రి వారిని అభినందించారు. చంద్రయాన్-3 ల్యాండర్ మిషన్ టీమ్‌లో ఒకరిగా పనిచేసిన రమేష్, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

## సీనియర్ ఐఎఫ్‌ఎస్ అధికారి మృతిపట్ల

# సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్య రథం): సీనియర్ ఐఎఫ్‌ఎస్ అధికారి రమేష్ కుమార్ సుమన్ మృతికి ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. శిక్షణ కోసం లక్షద్వీప్ వెళ్లిన రమేష్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. లక్షద్వీప్‌లోవున్న ఏపీ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరితో మాట్లాడిన సీఎం.. ప్రత్యేక విమానంలో రమేష్ కుమార్ భౌతికకాయాన్ని రాష్ట్రానికి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. రమేష్ కుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాలని చిరంజీవి చౌదరికి సూచించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ అటవీ విభాగపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ రమేష్ కుమార్ సుమన్ మరణవార్త నన్ను కలచివేసింది. విధి నిర్వహణలో ఆయన అంకితభావం, 32ఏళ్ల ప్రజాసేవ ఎప్పటికీ గుర్తుపెట్టుకోదగ్గది. అతని కుటుంబ సభ్యులు, బంధుమిత్రు లకు నా హృదయపూర్వక సానుభూతి. ఈ దుఃఖ సమయంలో ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని హామీ ఇస్తున్నాను' అని పేర్కొన్నారు.

## కృష్ణా జలాల వివాదం..

# బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం

హైదరాబాద్ (చైతన్య రథం): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది.

పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19నుంచి 21వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

# నేడు కేబినెట్ భేటీ

- 'సూపర్ సిక్స్' హామీల అమలుపై కీలక చర్చ
- ప్రాజెక్టుల భూముల కేటాయింపుపైనా ముందుకే..
- సీఎం దావోస్ పర్యటనపైనా చర్చించే అవకాశం

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శు క్రవారం ఉదయం 11 గంటలకు మంత్రిమండలి సమావేశమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న సూపర్ సిక్స్ పథకాల అమలుపై మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుపై కేబినెట్ చర్చించనుంది. ఈ పథకం అమలు తీరుపై ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సబ్ కమిటీ అధ్యయనాలు జరిపి ఒక నివేదికను రూపొందించిన నేపథ్యంలో.. ఆయా నివేదికల ఆధారంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఏవిధంగా అమలు చేయాలన్న అంశంపై మంత్రిమండలి చర్చించే అవకాశం ఉంది.

అలాగే, రైతు భరోసా సహా ఇతర సంక్షేమ కార్యక్రమాలపైనా మంత్రిమండలి చర్చించనుందని చెబుతున్నారు. వివిధ ప్రాజెక్టుల్లో భాగంగా పలు కంపెనీలకు కేటాయించిన భూములకు ఆమోదం తెలిపే అవకాశం లేకపోలేదు. గీత కార్మికులకు 10శాతం మద్యం షాపుల అంశంపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారని అంటున్నారు.

సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపైనా కేబినెట్ చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది. బనకచర్ల ప్రాజెక్ట్ సహా మరికొన్ని కీలక అంశాలు కేబినెట్ అజెండాలో ఉన్నాయి.

# మానవత్వం చాటుకున్న మంత్రి పార్థసారథి



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళ ను సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించి తన మానవత్వాన్ని చూపించారు. కోల్‌కతా - చెన్నై జాతీయ రహదారిపై కలపర్రు టోల్ ప్లాజా వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడూరుపాడుకు చెందిన కె.శిరీష తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో ఏలూరులో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం ముగించుకొని విజయ వాడకు తిరుగుప్రయాణంలో జాతీయ రహదారిపై వెళుతున్న మంత్రి పార్థసారథి ఈ ప్రమాదాన్ని చూసి తన కాన్వాయిని ఆపి కారణాలను తెలుసుకున్నారు. వెంటనే తన కాన్వాయిలోని మరో వాహనంలో ప్రమాదానికి గురిఅయిన శిరీషను సమీపం లోని పిన్నమనేని హాస్పటల్‌కు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించాలంటూ తన సిబ్బం దిని ఆదేశించారు. పిన్నమనేని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రమాదానికి గురయిన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో శిరీష తల్లి కూడా స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదంపై మంత్రి స్పందించిన తీరుకు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న పలువురు మెచ్చుకున్నారు.

# తెలుగువాడి సత్తా చాటారు

- యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు
- యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి మంత్రి లోకేష్ అభినందనలు






అమరావతి (చైతన్యరథం): ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అసమాన ప్రతిభను కనబరిచిన ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగువాడి సత్తా చాటిన నితీష్‌ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. రాష్ట్రంలో యువ ఔత్సాహిక క్రీడాకారులకు నితీష్ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. నితీష్‌ను మంగళగిరి చేనేత శాలువా, జ్ఞాపికతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీ చాలా బాగుందన్నారు. అయితే అందులో క్రికెట్‌ను కూడా చేర్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. నితీష్ వెంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, తదితరులు ఉన్నారు.

---

### ఉత్కంఠభరితంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్

## క్రికెట్ పోటీలు

**ఐదవ రోజు తూర్పు, పశ్చిమగోదావరి జట్ల విజయం**



మంగళగిరి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ పోటీలు ఐదవ రోజు గురువారం ఉత్కంఠభరితంగా కొనసాగాయి. మంగళగిరి వర్సెస్ పశ్చిమగోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమగోదావరి జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమగోదావరి నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి గాను 199 పరుగులు చేసింది. 200పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన మంగళగిరి జట్టు 102 పరుగులకే ఆల్ అవుట్ అయి పరాజయం పాలైంది. 47 బంతుల్లో 87 పరుగులు చేసిన రక్షణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నాడు.

తూర్పుగోదావరి వర్సెస్ కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ హొరాహొరీగా జరిగిన మరో మ్యాచ్ టై అయింది. దీంతో ఫలితాన్ని తేల్చేందుకు ఇరు జట్లతోనూ సూపర్ ఓవర్ వేయించారు. సూపర్ ఓవర్‌లో 3 పరుగుల తేడాతో కృష్ణాపై తూర్పుగోదావరి జట్టు విజయం సాధించింది. 33 బంతుల్లో 53 పరుగులు చేసిన జయంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికీ మంగళగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈవెంట్ స్పాన్సరర్లుగా సేల్,సక్కు, మార్కోరోస్, ఉషోదయ సంస్థలు వ్యవహరిస్తున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవీ యూట్యూబ్ ఛానల్, వీ డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందిస్తున్నారు. ప్రీమియర్ లీగ్, సీజన్-3 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు కొమ్మారెడ్డి కిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు కాట్రగడ్డ మధుసూదన్ రావు, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును పల్నాటి నాగేశ్వరరావు, అమ్మిరెడ్డి సాంబశివరావు సహకారంతో ప్రదానం చేయనున్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 50 వేలు బత్తుల హరిదాస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌కు రూ.25వేలు కాసరనేని జస్వంత్, బెస్ట్ బౌలర్‌కు రూ.25 వేలు తాడిపత్రి అజయ్ కుమార్, ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.10వేల నగదును భోగి వినోద్, కనికళ్ళ చిరంజీవి సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారు.







---

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు

## పటిష్టంగా ఏర్పాట్లు

**అధికారులకు సీఎస్ విజయానంద్ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): ఈ నెల 26న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి వర్చువల్‌గా సంబంధిత అధికారులతో సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ తేదీ ఉదయం 9.గం.లకు మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందోబస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వేడుకల ప్రాంగణంలో తగిన తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాజ్ భవన్, హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, సీఎం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. ఈసారి గణతంత్ర దినోత్సవం ఆదివారం వచ్చినందున ఈ వేడుకలకు పాఠశాల పిల్లలను తరలించే అంశంపై విద్యాశాఖ అధికారులు, విజయవాడ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

అంతకు ముందు పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సురేష్ కుమార్ వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు. వాటిలో ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున స్టేడియం లోపల, వెలుపల తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపె పలు సూచనలు ఇచ్చారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిధి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ, ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిష్టం, మీడియా లైవ్ కవరేజికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వీలుగా కనీసం 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వేడుకల అనంతరం ఆయా శకటాలను విజయవాడ నగర ప్రధాన రహదారిపై ప్రదర్శనగా వెళ్ళేందుకు వీలుగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌కు ఆయన సూచించారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ, ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సకాలంలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో విజయవాడ 8 ఏఐఆర్ ఎన్.సి.సి. వింగ్ కమాండర్ ఎ.ఎస్.రాథీ, ప్రొటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, అడిషనల్ సెక్రెటరీ (జనరల్) కాళీ కుమార్, ఐఅండ్ పిఆర్ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత, తదితర అధికారులు ప్రత్యక్షంగా పాల్గొనగా, డీజీపీ కార్యాలయపు ఐజీలు శ్రీకాంత్, రాజకుమారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ పోలీస్ కమిషనర్, తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.



చైతన్యరథం

# ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్

- రేపు మైదుకూరులో సీఎం చంద్రబాబుతో ప్రారంభం
- అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం
- నెలకొక థీమ్‌తో 12 మాసాలకు 12 కార్యక్రమాలు
- స్వచ్ఛత కోసం ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- క్యాంపెయిన్ మోడ్‌లో నిర్వహించాలన్న మంత్రి



అమరావతి(చైతన్యరథం): దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు ఇకపై ప్రతి మూడో శనివారం "స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివాస్" కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ నెల 18న శనివారం కడప జిల్లా మైదుకూరులో సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీస్థాయి లో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి అధికారుల వరకూ ప్రతిఒక్కరూ అంకితభావంతో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ కార్యక్రమం విజయవంతానికి తగిన సూచన లు, ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శ కాలు అన్ని జిల్లాల కలెక్టర్లకు తెలపడం జరిగిందని చెప్పిన ఆయన అందుకు అనుగు ణంగా ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్ట ర్లు తగిన శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ నెల నుంచి వచ్చే 12 నెలల పాటు నెలకొక థీమ్‌తో 12 మాసాలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేప ట్టినట్లు వివరించారు. జనవరికి న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్, ఫిబ్రవరిలో సోర్స్-రిసో ర్స్, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్-ప్రమోట్ రీయూజబుల్స్, ఏప్రిల్‌లో ఇ-చెక్, మేలో నీరు-మీరు, జూన్‌లో బీట్ ది హీట్, జూలైలో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూష న్, ఆగస్టులో మాన్ సూన్ హైజెనిక్, సెప్టెంబరులో గ్రీన్ ఏపీ, అక్టోబర్‌లో క్లీన్ ఎయిర్, నవంబర్‌లో పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజిన్, డిసెంబర్‌లో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరా న్మెంట్ థీమ్‌లతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌ను ప్రోత్సహించడం, పరిశు భ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు/ పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకర మైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు/ భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాల తో ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులను, అన్నివర్గాల ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగ్గట్టుగా ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని క్యాంపెయిన్ మోడ్‌లో నిర్వహించాలని, ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పెద్దఎత్తున ప్రజల భాగస్వామ్యంతో మానవహారం నిర్వహించాలని కోరారు. అందుకు తగ్గట్టుగా అన్ని జిల్లాల కలెక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి కన్నబాబు, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి కృష్ణచైతన్య తదితరులు కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, అధికారులు నిర్వహించాల్సిన విధి విధానాలను వివరించారు.

# పాకాల బీచ్‌లో విషాదం

- ముగ్గురి మృతి.. ఇద్దరు సురక్షితం
- హుటాహుటిన తరలివెళ్లిన డోలా
- గాలింపు చర్యలు పర్యవేక్షించిన మంత్రి
- ఘటనపట్ల తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబీకులను ఓదార్చిన మంత్రి
- బీచ్‌లవద్ద అప్రమత్తంగా ఉండాలని సూచన



సింగరాయకొండ (చైతన్య రథం): ప్రకాశం జిల్లా సింగరాయకొండలో విషాదం చోటుచేసుకుంది. సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లిన ఆరుగురు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న మెరైన్ పోలీసులు.. స్థానిక మత్స్యకారుల సాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టి ఇద్దరిని రక్షించారు. మరో ఇద్దరు బాలికలు, యువకుడి మృతదేహాలు లభ్యం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులు పొన్నలూరు మండలం శివన్నపాలెంకు చెందిన నోసిన జెస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన యామిని (16)గా గుర్తించారు. గల్లంతైన మరో వ్యక్తి కోసం గాలింపు కొనసాగుతోంది. బీచ్‌లో ముగ్గురు మృతి చెందడంపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంఘటన గురించి తెలుసుకున్న మంత్రి హుటాహుటిన రెవిన్యూ అధికారులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్ళారు. బీచ్ దగ్గరే ఉండి గల్లంతయిన మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలను మంత్రి, జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. అనంతరం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ..బీచ్ లో ముగ్గురు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రజలు కూడా బీచ్‌ల దగ్గర అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. మంత్రివెంట కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు.



# క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యం

- అత్యుత్తమ ప్రమాణాలతో వసతులు
- క్రీడాకారుల భవిష్యత్తుకు పెద్దపీట
- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు
- శ్రీకాళహస్తి క్రీడా వికాస కేంద్రం ప్రారంభం

శ్రీకాళహస్తి(చైతన్యరథం): క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందు కు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నా రని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి లో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్వహ ణకు దూరంగా ఉన్న క్రీడా వికాస కేంద్రాన్ని గురువారం ఆయన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి పునః ప్రారంభిం చారు. తొలుత క్రీడా వికాస కేం ద్రంలో బ్యాడ్మింటన్, యోగా హాల్, మల్టీపర్పస్ జిమ్, క్రీడాపరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ, స్థానిక ఎమ్మె ల్యే సమన్వయంతో ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించి క్రీడా వికాస కేంద్రంలో మెరుగైన క్రీడా వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాంధ్రప్రదేశే లక్ష్యంగా దేశం లోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నామని, అంతర్జాతీయ ప్రమా ణాలతో క్రీడా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 2027లో ఏపీలో జాతీయ క్రీడలు నిర్వహించే దిశగా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారని వివరించారు.

**క్రీడాకారుల ప్రయోజనాలే ముఖ్యం**


ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లా డుతూ క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, శాప్ నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. రవినాయుడు ఆధ్వర్యంలో ఏపీలో క్రీడా రంగానికి పూర్వవైభవం చేకూ రు తుందని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు, లోకేష్ సూచనల మేరకు తిరుప తి జిల్లాను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం సంతోషకరమన్నారు. ముందుగా ముఖ్యనాయకులతో కలిసి ఇద్దరూ బ్యాడ్మింటన్ ఆడి క్రీడా కోర్టులను ప్రారంభించారు.



చైతన్యరథం

# విశాఖ ఉక్కుకు మళ్లీ వెలుగులు!

- ఫలించిన సీఎం చంద్రబాబు ప్రయత్నాలు
- సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ
- భారీ ఉద్దీపన ప్యాకేజీకి కేంద్రం నిర్ణయం
- రూ.11,500 కోట్ల నిర్వహణ వ్యయం ఇచ్చేందుకు సిద్ధం
- నేడు కేంద్రమంత్రి కుమారస్వామి ప్రకటించే అవకాశం
- గతంలో ప్రైవేటీకరణ యత్నాలు అడ్డుకోని జగన్




అమరావతి/ఢిల్లీ (చైతన్యరథం): విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షణకు సీఎం చంద్రబాబు చేసిన కృషి ఫలిస్తోంది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రస్తావన తెచ్చిన సీఎం చంద్రబాబు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసిన ప్రతిసారీ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తావన తెస్తూ, ప్లాంట్‌ను గట్టెక్కించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రయత్నాలకు ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించటంతో, ఆర్థికంగా నష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కొత్త ఊపిరిలూదేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలోనూ అసమర్థ రాజకీయాలే చేసింది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రం వద్ద గట్టిగా పట్టుబట్టలేదు. పైగా స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేసి ఆర్థిక ఇబ్బందులు తీర్చుకోవాలని పనికిమాలిన సలహాలు సైతం ఇచ్చింది. ఫలితంగా ప్రైవేటీకరణ ప్రక్రియలో కేంద్రం ముందుకే సాగింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారే సరికి పూర్తిగా ప్రాధాన్యాలు మారిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగనీయబోమని చెబుతూవచ్చారు. దాంతో కేంద్రం.. ప్లాంట్‌ను నిలబెట్టే చర్యలపై దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఇప్పుడు ప్లాంట్ నిర్వహణకు మూలధనం ఇస్తున్నారు.

ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేందుకు భారీగా సాయం అందించాలని కేంద్రం నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చ జరిగింది. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు సమాచారం. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల్లో ఆశలు చిగురించాయి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధం కావడంతో.. ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలు ఎలా ఉంటాయన్న అంశంపై కార్మిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

- పెద్దఎత్తున సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



మంగళగిరి(చైతన్యరథ:): స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్య క్రమాన్ని జనవరి 18న రాష్ట్ర వ్యాప్తంగా నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమాజ మే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అని భావించి పార్టీని స్థాపించి పేదలకు అండగా నిలబడిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ వర్ధంతి రోజున రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్య క్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సమా జానికి ఉపయో గపడే పలు సేవా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులర్పించి వర్ధంతి కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రేపటి నుంచి ప్రజావేదిక షెడ్యూల్ విడుదల

**పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలు**

మంగళగిరి(చైతన్యరథం): ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నుంచి ప్రజావేదికలో పాల్గొనే మంత్రులు, నాయకుల షెడ్యూల్‌ను పార్టీ కార్యాలయం ప్రకటించింది. శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు పార్టీ శ్రేణులు, ప్రజలకు వారు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారు. పాల్గొననున్న మంత్రులు, నాయకుల వివరాలు ఇలా ఉన్నాయి. 17వ తేదీ శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, 18న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, 20న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, 21న మంత్రి కొలుసు పార్ధసారథి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, 22న హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, 23న మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, 24న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు, మంత్రి సవిత,ఏపీ కురుబ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, 25న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి,ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అర్జీలు స్వీకరిస్తారు.

## ఏలూరు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు భేష్

- రూ.733.91 కోట్ల విలువైన 3.59 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ
- 96 శాతం రైతులకు 24 గంటల్లోనే నగదు
- యంత్రాంగానికి మంత్రి నాదెండ్ల అభినందన



ఏలూరు(చైతన్యరథం): రాష్ట్రంలో మొదటిగా ఏలూరు జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమై అంచనాలకు మించి సేకరణ జరిగింది. ఈ సందర్భంగా ధాన్యం సేకరణలో జిల్లా అధికారులు చూపిన చొర వను పౌరసరఫరాలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు. గురు వారం ఏలూరు వచ్చిన ఆయన ధాన్యం సేకరణపై మీడియాతో మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో రూ.733.91 కోట్ల విలు వైన 49, 022 మంది రైతుల నుంచి 3,58,924 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం భేషుగ్గా ఉందన్నారు. సంబంధిత రైతులకు నగదు చెల్లింపులు కూడా చేయడం అభినంద నీయమన్నారు. పౌరసరఫరాల రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ అంతకుమించి ధాన్యం కొనుగోలు చేయడంపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు విషయంలో వీరిద్దరి నేతృత్వంలో పౌర సరఫరాల అధి కారులు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వారందరినీ ప్రత్యేకంగా అభినందించారు. నాలుగేళ్ల అనంతరం రైతులు నిజమైన సంక్రాంతిని సంతోషంగా జరుపుకున్నారన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చాలా సమర్ధవంతంగా జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో సుమారు మరో 10 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని, తప్పకుండా ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. కాగా గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్ధ సారథి కూడా కలెక్టర్, జేసీలను అభినందించారు.

## వక్ఫ్‌బోర్డ్ డిజిటలైజేషన్‌ను పునఃప్రారంభిస్తాం

- పాత బకాయిలపై సీఎంతో చర్చిస్తాం
- వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



విజయవాడ(చైతన్యరథం): టీడీపీ హయాంలో చేపట్టిన వక్ఫ్ బోర్డ్ డిజిటలైజేషన్‌కు గత వైసీపీ ప్రభుత్వం మెయింటెనెన్స్ నిధులు విడుదల చేయక అర్ధాంతరంగా ఆగిపో యిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గురువారం ఆయన దానిని పునఃప్రారంభించేందుకు ఏపీ ఆన్‌లైన్ వారితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ క్రమంలో గతంలో డెవలప్‌చేసిన అసెట్, లీగల్, లీజు, రెంట్, ఈ టెండరింగ్, గవ ర్నమెంట్ స్కీమ్స్ మాడ్యూల్స్ గురించి వివరంగా చర్చించారు. వాటిని మరింత అభివృద్ధి చేసి జీఐఎస్/జీపీఎస్ మ్యాపింగ్ చేసి వక్ఫ్ ప్రాపర్టీస్‌కు జియో ఫెన్సింగ్ చేసే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. పాత బకాయిలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి మళ్లీ వీటిని వాడుకలోకి తెస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపీ ఆన్‌లైన్ నుంచి రాజా, రమేష్, గోపీనాథ్, నూర్ అహ్మద్, వక్ఫ్‌బోర్డ్ నుంచి సీఈవో అబ్దుల్ ఖాదిర్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

పాడేరు (చైతన్యరథం): పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. పల్లెలన్నీ ముత్యాల ముగ్గులు, గంగిరెద్దుల హడావుడి, సంప్రదాయ థింసా నృత్యాలతో సందడిగా దర్శనమిచ్చాయి. లోచలిపుట్టులో పాడేరు సర్పంచి కొట్టగుల్లి ఉషారాణి, సుబ్బారావు ఆధ్వర్యంలో మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. గురుపల్లిలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. విజేతగా నిలిచిన చింతపల్లి జట్టుకు నిర్వాహకులు





బహుమతి ప్రదానం చేశారు. స్థానిక ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో గోపూజ ఘనంగా జరిగింది. గోవుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం పంచిపెట్టారు. కనుమ పండగ పురస్కరించుకుని గ్రామంలో ఆలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. గ్రామ చావడిలో గ్రామస్థులంతా ఒకచోట చేరి సంప్రదాయ థింసా నృత్యాలు, కోలాట ప్రదర్శనల ద్వారా ఆనందంగా గడిపారు. పండగకు స్వగ్రామాలకు వెళ్లడంతో రద్దీగా ఉండే పాడేరు పట్టణ ప్రధాన వీధులన్నీ బోసిపోయాయి.

# ఇస్రో శాస్త్రవేత్తగా కొయ్యూరు యువతి

విశాఖపట్నం (చైతన్యరథం): భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)లో శాస్త్రవేత్తగా మండలంలోని రాజేంద్రపాలేనికి చెందిన మావూరి మణిజ్యోతి ఎంపికయ్యారు. ఇస్రో సెంట్రలైజ్డ్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైనట్టు గత ఏడాది డిసెంబరులో ఫలితాలు ప్రకటించగా, ఇస్రో ఎలక్ట్రానిక్స్ విభాగంలో శాస్త్రవేత్తగా ఎంపికైనట్టు రెండు రోజుల క్రితం సమాచారం అందినట్టు మణిజ్యోతి తల్లిదండ్రులు నాగేశ్వరరావు, పద్మ తెలిపారు. ఈ మేరకు మణిజ్యోతిని తల్లిదండ్రు లు, గ్రామస్థులు అభినందించారు. కాగా మణిజ్యోతి ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు రాజేంద్రపాలెం ప్రాథమిక పాఠశాలలో, 6, 7 తరగతులు కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో, 8, 9, 10 తరగతులు గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలో చదివారు. కాకినాడ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్(ఈసీ)లో కోర్సు పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె ఇస్రోలో సాంకేతిక సహాయకురాలిగా పనిచేస్తున్నారు.



# గీత కులాల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తాను



అమరావతి (చైతన్యరథం): సత్యసాయి జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని సి రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి చెప్పారు. కొందరు అధికారులు అతి ప్రవర్తన వలన రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అలాంటి సమస్యలను తన దృష్టికి వచ్చినప్పుడు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వీరంకి వెంకట గురుమూర్తి చెప్పారు. బుధవారం సత్యసాయి జిల్లాలోని పెనుగొండ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గురుమూర్తి దృష్టికి కొందరు గీత కులస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యను తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఆయన స్థానిక ఆర్ అండ్ బి భవనంలో గీత కులస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గీత కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గురుమూర్తికి చెప్పడం జరిగింది. సమస్యను తెలుసుకున్న గురుమూర్తి రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గీత కులస్తుల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఆయా కార్యక్రమాలను గీత కులస్తులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన కులస్తులను అధోగతి పాలు చేసిందని ఆయన అన్నారు. పేరుకు మాత్రమే బడుగులకు కులాల వారీగా పదవులు ఇచ్చి వారికి కనీసం కుర్చీ కూడా లేకుండా చేసినటువంటి చరిత్ర గత ప్రభుత్వ పాలకులకే దక్కిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాలే కాకుండా ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించి గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దినప్పుడే సమాజం అభివృద్ధి సాధించడం జరుగుతుందని గురుమూర్తి చెప్పారు. గీత కులస్తులకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించి వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని గురుమూర్తి గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తుందని చెప్పేందుకు తాను గర్వపడుతున్నానని అన్నారు. సత్యసాయి జిల్లాలో గత రెండు నెలలుగా గీత కులస్తులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యను తన దృష్టికి తీసుకురాగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర అదే విధంగా సత్య సాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం మరియు కృషి చేస్తానని చెప్పారు. ఈ విషయంలో గీత కులస్తులు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు. ఐకమత్యంతో పని చేస్తే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని కావున ప్రతి ఒక్కరూ విజ్ఞానవంతులై తమ పిల్లలను చదివించుకోవాలని గురుమూర్తి కోరారు

# గంజాయిని దగ్ధం చేసిన పోలీసులు

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా విభాగంగా "ఈగల్" బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా గంజాయి సాగును అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈగల్ విభాగాధిపతి ఐజీ ఆకే రవికృష్ణ ఆధ్వర్యంలో తాజాగా ఈగల్ బృందం చర్యలు చేపట్టింది. ఈ చర్యల్లో భాగంగా దాదాపు 8 ఎకరాల గంజాయి సాగును పోలీసుల సహకారంతో ఈగల్ బృందం దగ్ధం చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్రోన్, కృత్రిమ మేధ పరిజ్ఞానంతో 2 వేల ఎకరాలు గల గంజాయి పంటను పోలీసులు పరిశీలించారు. పెదబయలు మండలం పాతపాడు గ్రామంలో 8 ఎకరాల గంజాయి సాగును ఈగల్ బృందం, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశారు. పాతపాడు గ్రామస్థులతో ప్రత్యామ్నాయ పంటలను వేయించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. అందుకుగాను గ్రామస్థులకు రాజ్మా, కింగ్ బీన్స్, మిల్లెట్ వంటి పంటలు వేసేందుకు సాయం చేయనున్నారు. గంజాయిని నివారించడానికి ప్రజలందరూ సహకరించాలని వారిని కోరారు. వారితో కలిసి గంజాయి సాగుకు నిప్పు అంటించారు. ప్రజలకు హానీ చేకూర్చే ఈ సాగును చేయబోమని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాలపై సమాచారం ఉంటే 1972 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఈగల్ విభాగాధిపతి ఆకే రవికృష్ణ కోరారు.

# ఆకట్టుకుంటున్న పుంగనూరు గిత్త

కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పశువులంక గ్రామంలో 3 అడుగులున్న పుంగనూరు గిత్త ఆకట్టుకుంది. గ్రామానికి చెందిన కిరణ్ ఈ గిత్తను పెంచుకుంటున్నారు. కనుమ సందర్భంగా గిత్తను అందంగా అలంకరించిన చిన్న బండిని కట్టారు. దానిపై తన కుమార్తెలను కూర్చొబెట్టి ఊర్లో తిప్పారు. అలాగే మురమళ్లలో జరుగుతున్న కోడి పందేల బరి వద్ద స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు బండిపై కూర్చుని సవారి చేశారు.



# ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు



శ్రీకాకుళం (చైతన్యరథం) : జిల్లాలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మంగళవారం సంక్రాంతిని, బుధవారం కనుమను, గురువారం ముక్కనుమను జిల్లా ప్రజలు జరుపుకొన్నారు. వేకువజాము నుంచే గ్రామాల్లో సందడి నెలకొంది. పురోహితులు, జంగమదేవరులు ప్రతి ఇంటికీ వెళ్లి పెద్దలను పొగిడారు. కుల పేరంటాళ్లు గుండాలకు వెళ్లి ఆయా కుంటుబీకులు భక్తిశ్రద్ధలతో మొక్కుల తీర్చుకున్నారు. పెద్దలకు నూతన వస్త్రాలు, మడపల్లను చెల్లించుకున్నారు. హరిదాసుల కీర్తనలు, డూడూ బసవన్నల ఆటలు, ఆకాశంలో గాలిపటాలు, కొత్త దుస్తుల్లో చిన్నారులు, యువత కనిపించి కనువిందు చేశారు. చుట్టాలు, బంధువుల రాకతో గ్రామాల పరిసరాలన్నీ కొత్తదనాన్ని సంతరించుకున్నాయి. కనుమ పండగ సందర్భంగా గోపూజను నిర్వహించారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తన స్వగ్రామం బంటుపల్లిలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, యువతకు ఆటల పోటీలు నిర్వహించి విజాతలకు బహుమతులు అందజేశారు.

## కోడిపందాలు ఆడుతున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు

సబ్బవరం (చైతన్యరథం): సంక్రాంతి సందర్భంగా సబ్బవరం మండలంలో కోడిపందేలు జోరందుకున్నాయి. గంగవరం, మొగలిపురం, బలిజిపాలెం, గాలి భీమవరం, గ్రామాల్లో కోడిపందాలు జరిగాయి. మరోపక్క మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరిగాయి. ఈ నేపథ్యంలో సబ్బవరం పరిసర గ్రామాల్లో ఐదు చోట్ల కోడిపందాల స్థావరం మీద దాడి చేసి 13 మందిని అరెస్టు చేశామని, సబ్బవరం సీఐ పి. రమణ తెలిపారు. అదే విధంగా వారి నుంచి 13 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నామన్నారు. సబ్బవరంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులో తీసుకున్నటులు తెలిపారు. వారి వద్ద నుంచి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సంక్రాంతి వేళ... కోట్ల రూపాయాల్లో కోళ్ల పందేలు

కోడిపందేలు, గుండాటలు, పేకాటల్లో ఎన్ని కోట్లు చేతులు మారతాయో లెక్కగట్టి చెప్పేందుకు ప్రత్యేకంగా మనుషులేం ఉండరు. కాకపోతే.. ఒక్కో బరిలో తీస్తున్న నోట్ల కట్టలు, పెడుతున్న పందేలను చూస్తే.. ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో అంచనా వేయొచ్చు. ఈ రెండ్రోజుల్లోనే.. అంటే భోగి, సంక్రాంతికి కలిపి కనీసం వెయ్యి కోట్ల రూపాయల దాకా చేతులు మారి ఉంటాయని అంచనా వేస్తున్నారు. కోడిపందేలు భోగి, సంక్రాంతి, కనుమల్లోనే కాదు.. పండక్కి వారం ముందే మొదలవుతాయి. పండగ తరువాత కూడా నడుస్తుంటాయి. ఈ లెక్కన పోయిన ఏడాది ఏకంగా 3వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్టు తెలుస్తోంది. ఈసారి సంక్రాంతి సీజన్‌లో 3వేల కోట్లు దాటుతుందని అంచనా.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో భోగి నాడే 175 కోట్ల రూపాయల పందేలు జరిగినట్టు చెబుతున్నారు. ఇక మొత్తం గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు, రాయలసీమ జిల్లాల్లో జరిగే కోడిపందేలను కూడా లెక్కేస్తే.. ముక్కున వేలేసుకోవాల్సిందే. కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరిగా ఉన్న అంపాపురంలో ఏకంగా 10 కోట్లకు పైన పందేలు జరిగినట్టు చెబుతున్నారు. పైగా ఈసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ నాయకుల చేతుల మీదుగా కోడిపందేలు ప్రారంభమయ్యాయి. ఈసారి ఏపీ సరిహద్దున ఉన్న తెలంగాణ జిల్లాల్లోనూ జోరుగా కోడిపందేలు జరిగాయి. భోగికి ముందే తెలంగాణలోని ఆంధ్రా సరిహద్దుల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఈసారి పందాల్లో ట్రెండ్ మార్చారు.. లక్షల విలువైన బహుమతులను సైతం ప్రకటించారు. కోడిపందేల్లో గెలిచిన వారికి మహీంద్రా థార్ కారు, బుల్లెట్ బండ్లు, యూనికార్న్ బైక్‌లను గిఫ్టులుగా అందజేశారు. పందేలు ఆడ్డానికి కోళ్లతో వచ్చిన కొందరు బైక్‌లు గెలిచి రయ్‌మంటూ ఇళ్లకెళ్లారు. అలాగని డబ్బులు ఇవ్వరని కాదు. పందెంలో గెలిచిన డబ్బులతో పాటు బైక్‌లు, కార్ కూడా గిఫ్ట్‌గా ఇస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ పందేలు జరిపిస్తే.. నిర్వాహకులకు కూడా ఎక్కువ కమిషన్ వస్తుంది.









## పేదల సంక్షేమాన్ని విస్మరించిన జగన్ : ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ' అంటూ పదే పదే ప్రసంగాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆయా వర్గాల సంక్షేమాన్ని విస్మరించారని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్ వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో పేద విద్యార్థులకు విద్యను అందిస్తామని గొప్పలు చెప్పిందన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో సౌకర్యాల కల్పనపై దృష్టి సారించలేదన్నారు. వసతి గృహాల్లో ప్రధానంగా మరుగుదొడ్లకు తలుపులు, గదుల ద్వారాలు, కిటికీలు పాడైపోయాయి. దీంతో విద్యార్థులు పాత దుప్పట్లు అడ్డం పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సగానికి పైగా వసతి గృహాల్లో 30 మంది విద్యార్థులకు ఒకే మరుగుదొడ్డి ఉండటం ఎంతో బాధాకరం. ఏటా విద్యార్థులకు అందించాల్సిన కార్పెట్, దుప్పటి, ప్లేటు, గ్లాసులు సైతం వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదని... నెలవారీగా ఇవ్వాల్సిన కాస్మోటిక్, మెస్ ఛార్జీలు సకాలంలో విడుదల చేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం కారణంగానే వసతి గృహాల్లో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు ఆసక్తి చూపలేదన్నారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.20 కూడా ఖర్చు చేయకపోవడంపై హైకోర్టు కూడా విస్మయం వ్యక్తం చేసిందని, వైసీపీ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు సైతం పెండింగ్ పెట్టడంతో వాటిని ఇటీవల కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం బకాయిపెట్టిన ఫీజు బకాయిలు రూ.780 కోట్ల నిధులను సంక్రాంతి పండుగ కానుక చంద్రబాబు అందజేశారని, పేదల పక్షపాతిగా చంద్రబాబు, కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.

## తాడేపల్లిగూడెంలో పందుల పోటీలు

తాడేపల్లిగూడెం (చైతన్యరథం): సాధారణంగా సంక్రాంతి పండగ సందర్భంగా ఎడ్లబండ్ల పోటీలు, పొట్టేళ్ల పోటీలు చూస్తుంటాం. కానీ అందుకు భిన్నంగా అక్కడ పందుల పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలను చూసేందుకు ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో హాజరై వీక్షిస్తుంటారు. ఇంతకీ ఈ పోటీలు ఎక్కడంటే! పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎరుకల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పందుల పోటీలను నిర్వహించారు. మూడు విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. కత్తులు కట్టని, ప్రాణహాని లేని ఈ పోటీలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం నుంచి వారికి పూర్తిస్థాయిలో మద్దతు కావాలని నిర్వాహకుడు సింగం సుబ్బారావు తెలియజేశారు.



## కోటి 49 వేల సభ్యత్వాలతో టీడీపీ రికార్ట్



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కోటి 49వేల సభ్యత్వంతో గొప్ప విజయం సాధించిందని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. అమరావతిలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ... కోటి 49వేల సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఓ రికార్డ్ సృష్టించిందన్నారు. ఈ కోటి 49వేల మంది కార్యకర్తలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాదబీమా పార్టీ కల్పించినుందని, పార్టీ కార్యకర్తలకు టీడీపీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఒక ప్రాంతీయ పార్టీకి కోటి సభ్యత్వం లేదన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషి, పట్టుదల వల్లే ఇది సాధ్యమైందన్నారు. 145 మంది లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకోవడంలో మంగళగిరి నియోజకవర్గం చరిత్రలో నిలిచిందన్నారు. మొదటి స్థానంలో మంగళగిరి, రెండవ స్థానంలో ఆత్మకూరు నియోజవర్గాలు నిలిచాయన్నారు. 135 మందితో మూడో స్థానంలో వినుకొండ, 79 మందితో గంగాధర్ నెల్లూరు నాలుగో స్థానం, 62 మందితో తణుకు ఐదో స్థానంలో నిలిచాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీకి ఓ బ్రాండ్ అని, ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం ద్వారా రాష్ట్ర రూపురేఖలు మారిపోతాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, ఉద్యోగ కల్ప, నూతన పారిశ్రామిక ఆవిష్కరణలతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత చంద్రబాబునాయుడుపై, కూటమిపై ఎంతో నమ్మకం ఉంచి ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చంద్రబాబు రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ లు ఒకటవ తేదీనే ఇవ్వడమే కాకుండా, ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ని రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, కాంట్రాక్టర్ల బకాయిల చెల్లించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాలనలో ఈ విజయపరంపరే తెలుగుదేశం పార్టీలో కోటి మంది కార్యకర్తలుగా చేరవకావడానికి కారణమని పాతర్ల రమేష్ తెలిపారు. ఈ విజయోత్సవాన్ని రాష్ట్ర మంతటా కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఇదే నమ్మకాన్ని తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన ఏకైక నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారు అంటే అది చంద్రన్న అని ప్రజలందరూ తెలుసుకున్నారని పాతర్ల పేర్కొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

తాళ్లపూడి (చైతన్యరథం): తాళ్లపూడి మండలంలోని మూడు సొసైటీలకు 70.25 మెట్రిక్ టన్నుల యూరియా గురువారం వచ్చిందని ఏవో రుచిత తెలిపారు. మండలంలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. అధిక మోతాదులో యూరియా వినియోగిసే తెగుళ సోకి దిగుబడి తగ్గే అవకాశముందని తెలిపారు. సమపాళ్లలో వాడాలని సూచించారు. తాడిపూడి సొసైటీ, గజ్జరం డీసీఎంఎస్‌కు 50, రాగోలపల్లి సొసైటీకి 20.25మెట్రిక్ టన్నులు యూరియా ఉందన్నారు. మిగిలిన వాటిలో కూడా యూరియా వస్తోందన్నారు. రైతులు ఇబ్బందులు పడనవసరం లేదన్నారు.

## వెదురు కర్రల అక్రమ రవాణా అడ్డగింత

బుట్టాయగూడెం (చైతన్యరథం): కన్నాపురం అటవీ రేంజ్ పరిధిలోని రెడ్డినాగంపాలెం సమీపాన వెదురు కర్రలను అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాలీ వాహనాన్ని గురువారం దాడి చేసి పట్టుకున్నట్లు అటవీ సెక్షన్ అధికారి బానోతు దినేష్ తెలిపారు. రేంజ్ అధికారి శివరామకృష్ణకు వచ్చిన సమాచారం మేరకు జరిపిన ఈ దాడిలో సుమారు 1,200 వెదురు కర్రలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. వీటిని కన్నాపురం రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. పొగాకును బేరన్ లో ఉడికించేందుకు కట్టడానికి ఈ కర్రలను తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. బీట్ అధికారి పీర్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అప్పులపాలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

● సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం) : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదల వైద్యానికి అయిన ఖర్చులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందచేసి పేదలు అప్పులపాలు కాకుండా అండగా నిలుస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గత వైసీపీ హాయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని మూలనపడేసి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా పేదలు అప్పులపాలయ్యేలా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో గురువారం ఉదయం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మెడికల్ రీయంబర్స్‌మెంట్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా అందజేశారు. 13వ డివిజన్‌కు చెందిన కుర్రా నాగపార్వతికి రూ.34,850లు, 19వ డివిజన్‌కు చెందిన మిరజా ఇంతియాజ్ అలీకి రూ.40 వేలు, 2వ డివిజన్‌కు చెందిన పునుగుమాటి విజయ్‌కుమార్‌కు రూ.78,079లు, 12వ డివిజన్‌కు చెందిన కావూరి సుధారాణి రూ.45 వేలు, 21వ డివిజన్‌కు చెందిన బైసాని జనన్య రూ.26,006లు, 18వ డివిజన్‌కు చెందిన పాశం చిన చీరయ్యకు రూ.81,002ల చెక్కులతో కూడిన పత్రాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా ఉంటున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రతి రోజూ ఎల్‌వోసీలు అందచేస్తున్నామన్నారు. 2014-19 సంవత్సరంలో పేదల ఆరోగ్యానికి అత్యధికంగా సహాయం చేసిన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు దేశంలోనే పేరు తెచ్చుకున్నారని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదు సంవత్సరాల పాలనలో సీఎఫ్ఆర్ఎఫ్ ద్వారా ఒక్క రూపాయి కూడా మంజూరు చేయకుండా పేదలను అప్పులుపాలుజేశారని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు అందచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, దాసరి గాబ్రియేలు, వేముల దుర్గారావు, గద్దె ప్రసాద్, గొరిపర్తి నామేశ్వరరావు, బాగం సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన చంద్రబాబుతోనే సాధ్యం : చీఫ్‌విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో పేదరికం నిర్మూలన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన పీ4 విధానంతోనే సాధ్యమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించి చూపిస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చామని, ఇప్పుడు ఆ దిశగానే కూటమి ప్రభుత్వం చర్యలు ఉండబోతున్నాయనీ ఆయన తెలిపారు. అందుకోసమే ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలూ భాగస్వామ్యులు కావాలని సీఎం పిలుపునిచ్చారని, అందుకు స్పందించి, సహకరించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. రాష్ట్రాన్ని 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం వెల్లడించిన ప్రజంటేషన్‌పై ఈ మేరకు స్పందించారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఒక్కసారి అమరావతి పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌కు అది హైదరాబాద్‌ను మించిన గ్రోత్ ఇంజిన్ అవుతుందని, దేశంలోని అతిపెద్ద మెట్రో పాలిటన్ రీజియన్‌లలో అది ఒకటిగా నిలుస్తుందన్నారు. అలాంటి ప్రజా రాజధానిని అయిదేళ్లు పాడుబెట్టిన జగన్ కారణంగా నిర్మాణ వ్యయం పెరగడం తప్ప రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరికి ఎంతోకొంత తిరిగి ఇచ్చినవారే నిజమైన శ్రీమంతులు అవుతారని, అదేస్ఫూర్తితో ముఖ్యమంత్రి ఎవరికి తోచిన స్థాయిలో వారు గ్రామాల అభివృద్ధిలో భాగస్వా మ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నం సాకారంలో భాగంగా ప్రతికుటుంబం ఆర్థికంగా బలపడాలంటే ఉపాధి అవకాశాలు పెరగాలని, ఆ దిశగానే కూటమి ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు రచించిందని, ప్రైవేటురంగం నుంచి కూడా అందుకు సహకారం లభించాల్సి ఉందన్నారు. ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో స్థిరపడిన స్థానికులు ఆ దిశగా ముందుకు రావాలని కోరారు.

# మంగళగిరిలో ఉత్కంఠభరితంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

● ఐదవ రోజు విజయం సాధించిన తూర్పు, పశ్చిమగోదావరి జట్లు




మంగళగిరి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు ఐదవ రోజు గురువారం ఉత్కంఠభరితంగా కొనసాగాయి. మంగళగిరి వర్సెస్ పశ్చిమగోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమగోదావరి జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమగోదావరి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి గాను 199 పరుగులు చేసింది. 200 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన మంగళగిరి జట్టు 102 పరుగులకే ఆల్ అవుట్ అయి పరాజయం పాలైంది. 47 బంతుల్లో 87 పరుగులు చేసిన రక్షణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవసం చేసుకున్నారు. తూర్పుగోదావరి వర్సెస్ కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా జరగగా మ్యాచ్ టై కావడంతో ఫలితాన్ని తేల్చేందుకు ఇరు జట్లతోనూ సూపర్ ఓవర్ వేయించారు. 3 పరుగుల తేడాతో కృష్ణాపై తూర్పుగోదావరి జట్టు విజయం సాధించింది. 33 బంతుల్లో 53 పరుగులు చేసిన జయంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను సాధించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సేల్, సక్కు, మార్కోరోస్, ఉషోదయ సంస్థలు వ్యవహరిస్తున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుంది. ప్రీమియర్ లీగ్, సిజన్-3 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు కొమ్మారెడ్డి కిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు కాట్రగడ్డ మధు సుధన్ రావు, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును పల్నాటి నాగేశ్వరరావు, అమ్మిరెడ్డి సాంబశివరావు సహకారంతో బహుమతులు ప్రధానం చేయనున్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 50 వేలు బత్తుల హరిదాస్, బెస్ట్ బ్యాట్స్ మెన్ కు రూ 25 వేలు కాసరనేని జస్వంత్, బెస్ట్ బౌలర్‌కు రూ 25 వేలు తాడిపత్రి అజయ్ కుమార్, ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.10 వేల నగదును భోగి వినోద్, కనికళ్ళ చిరంజీవి సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారు.

# పాత మద్యం తాగి ఇద్దరు మృతి... పల్నాడులో విషాదం!



అచ్చంపేట (చైతన్యరథం): అప్పుడెప్పుడో జరిగిన ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ చేశారు.. ఆ మద్యం సీసాలను ఇంట్లో దాచిపెట్టారు.. ఈ క్రమంలోనే.. తండ్రి మరణించడంతో.. అంత్యక్రియలు నిర్వహించారు.. బావ వచ్చాడని.. ఆ మద్యం సీసాలను తీసి.. బావబామ్మర్ది ఇద్దరూ కలిసి మద్యం తాగారు.. ఆ తర్వాత కాసేపటికే ఇద్దరూ వాంతులు, విరేచనాలతో కుప్పకూలారు.. దీంతో ఇద్దరినీ.. ఆసుపత్రికి తరలించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మద్యం తాగి బావబామ్మర్ది ఇద్దరూ మరణించిన విషాద ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది. పండుగ వేళ అచ్చంపేట మండలం చామర్రులో నిల్వ ఉంచిన మద్యం తాగి ఇద్దరు మృతి చెందడం కలకలం రేపింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మద్యం తాగి బావ, బావమరిది మృతి చెందారు. వివరాల ప్రకారం.. చామర్రులో కోటయ్య (80) అనే వృద్ధుడు మృతి చెందగా మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు.. ఆతర్వాత మృతుడి కుమారుడు నాగేశ్వరరావు(45), అల్లుడు తెల్లమేకల నాగేశ్వరరావు (40) ఇద్దరూ రాత్రి వేళ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన నిల్వ ఉంచిన మద్యం తాగారు.. అయితే.. కొద్దిసేపటి తర్వాత వాంతులు, విరేచనాలు అయ్యాయి.. తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఇద్దరినీ సత్తెనపల్లి ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలోనే.. సత్తెనపల్లి ఆస్పత్రిలో ఇద్దరూ చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. అయితే వారు తాగిన మద్యం ఇప్పటిది కాదని, ఎన్నికల సమయం నాటిదని బంధువుల్లో ఒకరు బయటకు చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చింది..

ఈ విషయాన్ని బయటకు రాకుండా కుటుంబసభ్యులు ప్రయత్నించినప్పటికీ. ఈ విషయం పోలీసుల వరకు చేరింది. దీంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. అయితే.. కుటుంబసభ్యులు మృతదేహాలను వారి వారి గ్రామాలకు తరలించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. మృతదేహాలను సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి డెడ్ బాడీలను బంధువులకు అప్పగించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలుంటాయని అచ్చంపేట సీఐ వెంకటప్రసాద్ తెలిపారు. ఈ ఘటనపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు కూడా అప్రమత్తమయ్యారు. ఇద్దరు మృతి చెందడంపై ఎంక్వైరీ చేపట్టారు. చామర్రులోని మృతుల నివాసాలకు వెళ్ళిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి.. పలు వివరాలు సేకరించారు.

# పశువులకు కృతజ్ఞజలు తెలిపే పండుగ కనుమ

●సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు 'ఆళ్ళ'

గన్నవరం (చైతన్యరథం): రైతుల రెక్కల కష్టంలో చేదోడుగా నిలిచిన మన పాడి పశువులు... వ్యవసాయంలో రైతులకు తోడుగా ఉన్న పశువులకు కృతజ్ఞతలు తెలిపే పండుగ కనుమ అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో రంగన్నగూడెం రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ముక్కనుమ పండుగ సందర్భముగా గంగిరెద్దుల మేళం నిర్వహించి పశువులుకు ప్రత్యేక పూజలు చేసి వాటికి కృతజ్ఞతగా గారెలు, అరటిపళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సంక్రాంతి అంటే పంటల పండగ అని అందరికీ తెలిసిందే, కానీ పంటలు బాగా పండాలంటే పశువుల సహాయం కావాలిగా! అందుకే సంక్రాంతి మరునాడు కనుమని పశువుల పండుగగా పిలుస్తారని అన్నారు. తమకి సుఖ సంతోషాలను అందించడం కోసం పశువులు పోషిస్తున్న పాత్రను రైతులు మర్చిపోరని, తమకి జీవనాధారమైన పశువుల పట్ల కృతజ్ఞతగా కనుమ రోజున వాటికి విశ్రాంతినిచ్చి పూజిస్తారని అన్నారు. ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందరు బాగుంటేనే సంక్రాంతి అనే ఉద్దేశంతో వివధ వర్గాలకు 4,700 కోట్లు బకాయిలు చెల్లించడానికి నిధులు విడుదల చేశారని గుర్తుచేశారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో రాబోవు 5 సంవత్సరాలలో అన్ని రకాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందడం ఖాయం అన్నారు. అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులు, దాతలు, సంక్రాంతికి వచ్చిన ఎన్.ఆర్.ఐ లు గ్రామములో ప్రత్యేకంగా సమావేశమై సంక్రాంతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుతో ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల పార్టనర్ షిప్ (పి4) విధానంలో రంగన్నగూడెం గ్రామాన్ని రాబోయే 5 సంవత్సరాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమములో ఆర్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు తుమ్మల దశరధరామయ్య, ఎన్.ఆర్.ఐ కసుకుర్తి దశరథ్, ఎమ్.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, మొవ్వా శ్రీనివాసరావు, కనకవల్లి శేషగిరిరావు, మొవ్వా వేణుగోపాల్, మరీదు తిరుపతిరావు, దాతలు ఆళ్ళ నాగేశ్వరరావు, ఆళ్ళ నరశింహారావు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



# కోటికి పైగా టీడీపీ సభ్యత్వం చరిత్రాత్మకం

**◆పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రశంస**



ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కోటికి పైగా చేరుకోవడం ప్రజల్లో పార్టీపై ఉన్న అపార విశ్వాసానికి నిదర్శనమని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. కోటి మందికి పైగా సభ్యత్వ నమోదు చేసుకోవడం చరిత్రాత్మకమైన ఘట్టమని గురువారం ఒక ప్రకటనలో కొనియాడారు. ప్రజా సమస్యలపై పోరాడే తెలుగుదేశం పార్టీకి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. మంత్రి నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న నెలూరు సిటీ నియోజకవర్గం 1.49 లక్షల సభ్యత్వాలతో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. మంత్రులు ఆనం, నిమ్మల నియోజకవర్గాలు రెండు, మూడవ స్థానాలు సాధించడం విశేషమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పం 1.38 లక్షల సభ్యత్వాలతో ఐదవ స్థానంలోను, మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం 1.06 లక్షల సభ్యత్వాలతో తొమ్మిదవ స్థానంలో నిలవడం పార్టీ బలాన్ని చాటుతోందన్నారు.

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజలు అండగా నిలుస్తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ మరింత ఘన విజయానికి ఇది నాంది అని, ప్రజల ఆశయాలను నెరవేర్చడానికి పార్టీ కట్టుబడి ఉందని బాలాజీ తెలిపారు.

**ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని 18వ తేదీన ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలిచిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. వర్ధంతి రోజున ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించి, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రక్తదాన శిబిరాలను, సేవాకార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు బాలాజీ పిలుపునిచ్చారు.

# టీడీపీ పాలనలో క్రీడాకారులకు ప్రోత్సాహం

**◆ఎమ్మెల్యే బొజ్జల, శాప్ చైర్మన్ రవి నాయుడు స్పష్టీకరణ**



శ్రీకాళహస్తి (చైతన్యరథం): తెలుగుదేశం పాలనలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు తెలిసారు. స్థానిక ఎస్వి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ఇండోర్ స్టేడియం భవనాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఇండోర్ స్టేడియం గత ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరుకుందని, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని రూ.33 లక్షల వ్యయంతో నిర్మించామని తెలిపారు. క్రీడాకారులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ క్రీడా ప్రాంగణం దోహద పడుతుందని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమ యాజమాన్యం క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రీడాకారులను దత్తత తీసుకోవాలని, సిఎస్ఆర్ నిధులతో క్రీడా మైదానాల అభివృద్ధికి దోహదపడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి విజయకుమార్, రంగినేని చెంచయ్య నాయుడు, ఉమేష్ రావు, ముని రాజా యాదవ్, కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**క్రీడా వికాసకులకు పౌర సన్మానం**

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన క్రీడా వికాస కేంద్రాన్ని అన్ని హంగులతో పునర్ నిర్మించిన క్రీడా వికాసకులకు పౌర సన్మానం చేసినట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం.ఉమేష్ రావు తెలిపారు. శ్రీకాళహస్తిలోని క్రీడా వికాస కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకునేలా అవసరమైన మరమ్మతులకు నిధులు సమకూర్చి, క్రీడాకారులు తమ క్రీడాంశాలను సాధన చేయడానికి, సాధారణ ప్రజలు వ్యాయామం చేసుకోవడానికి తగిన పరికరాలు కావాలని పట్టు పట్టి మరీ ఆచరణలోకి తీసుకువచ్చిన ఘనత శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డిదేనని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలకు, దోపిడీకి గురై కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా రంగం పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు బృందం నూతనోత్సాహంతో పనిచేస్తోందని ఉమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, నెమళ్ళూరు బుజ్జి, మునిరాజా యాదవ్, పేట బాలాజీ, కోట చంద్రశేఖర్, రామచంద్రయ్య, శివ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి (చైతన్యరథం): పాకాల మండలం మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో నిర్వహించిన కూటమి క్రికెట్ ఫైనల్స్ పోటీలకు ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. మద్దినాయనపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మద్దినాయనపల్లి గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కూటమి క్రికెట్ ఫైనల్స్‌ను ఎమ్మెల్యే నాని వీక్షించారు. కూటమి క్రికెట్ ఫైనల్స్ విజేతలకు విన్నర్లకు 9,999 రూపాయలు, రన్నర్లకు 7,777కు నగదును ఎమ్మెల్యే పులివర్తి నాని అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి క్రికెట్ ఫైనల్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మల్లికార్జున, గోపినాథ్ రెడ్డి, హరీష్, గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**◆ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశం**

**◆డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే**

కనిగిరి (చైతన్యరథం): డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డయాలసిస్ రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి కిడ్నీ రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధునాతన డయాలసిస్ పరికరాల ద్వారా వైద్య సేవలను మెరుగుపర్చాలని సిబ్బందిని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన ప్రభుత్వ వైద్యశాలలో సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 6 నెలల వ్యవధిలో దాతల సహాయంతో కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ తిరుపతిరెడ్డి, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు రహిమాన్, బుల్లా బాలబాబు, కోమలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

**◆ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పిలుపు**

శ్రీకాళహస్తి (చైతన్యరథం): సకాలంలో ఇంటి పన్నులు, కొళాయి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందజేయడంలో సచివాలయ వ్యవస్థ పటిష్టంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పురపాలక సంఘంలోని పరిసర ప్రాంతాలను మరియు పంప్ హౌస్ ను పరిశీలించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పురపాలక సిబ్బందికి సూచించారు. 13,14వ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది కొరత ఉన్నందున వెంటనే సిబ్బందిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చెందాలంటే పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు చెల్లించాలని కోరారు. గత కొద్ది కాలంగా ఎటువంటి పన్నులు చెల్లించకుండా ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లిస్తే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం నాలుగు మాడ వీధులు అండర్ గ్రౌండ్ కరెంట్‌తో సర్వాంగ సుందరంగా ఉందని, పట్టణంలో ఉన్న కరెంటు ఫోల్స్ కు కేబుల్ నెట్వర్క్ సంబంధించిన కేబుల్ వైర్లు ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు.అండర్ గ్రౌండ్ ద్వారా కేబుల్ లను ఏర్పాటు చేసుకోవాలని కేబుల్ నెట్వర్క్ యజమానులను కోరారు.



చంద్రగిరి గ్రామదేవతైన శ్రీమూలస్థాన ఎల్లమ్మతల్లికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

# పెనుకొండ మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తాం

◆మంత్రి సవిత స్పష్టీకరణ

◆రూ.కోటి 53 లక్షలతో అభివృద్ధి పనులకు మంత్రి భూమిపూజ






పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు చేపట్టి పట్టణ రూపురేఖలు మారుస్తామని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్డుకు వెళ్లే రహదారి నిర్మాణానికి, డ్రైనేజ్ కోసం, పెనుకొండలోని మడకశిర రోడ్డు నుండి కోనాపురం వెళ్లే ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. త్వరలో పెనుకొండ నియోజకవర్గానికి మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. ఐదు సంవత్సరాల్లో వైసీపీ చేయని అభివృద్ధి తాము ఆరు నెలల్లోనే చేసి చూపించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేసారని మండిపడ్డారు. గతంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న శంకర్‌నారాయణ ఇదే రోడ్డులో వాకింగ్ చేసేవారని, కనీసం ఈ రోడ్డు కూడా వేయలేకపోయారని మంత్రి విమర్శించారు. గతంలో కోనాపురం గ్రామానికి రోడ్ వేయమని ఎన్నోసార్లు ధర్నాలు చేసాం.. ఈ గుంతల రోడ్‌లో వరినాట్లు కూడా వేసి నిరసన తెలిపామన్నారు. కానీ గత పాలకులు, అధికారులు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్డు వేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చామని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు భూమిపూజ చేస్తున్నామని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెనుకొండ నియోజకవర్గం రొద్దంలో రైతు చెన్నేకేశవులకు చెందిన గోకులం షెడ్‌ను స్థానిక కూటమి నాయకులతో కలసి ప్రారభించిన మంత్రి సవిత



పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం నల్లూరు గ్రామం నుండి దందేపల్లి క్రాస్ వరకు బీటీ రోడ్ నిర్మాణానికి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవిత



## మంత్రి సవిత సమక్షంలో

# వైసీపీ నుండి భారీగా టీడీపీలో చేరిక

పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో వైఎస్ఆర్‌సీపీకి బిగ్ షాక్ తగిలింది. రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్‌కుమార్‌తో పాటు మరో 29 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా మందలపల్లి పంచాయతీ కరావులపల్లి గ్రామం నుండి టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి సవిత సమక్షంలో పెద్దఎత్తున టీడీపీలో చేరారు. వారందరికీ మంత్రి సవిత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీ వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెప్పారు. ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గాన్ని మంత్రి సవిత ప్రగతిపథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన అనంతరం ఏర్పడిన ఎన్డీఏ 7 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తున్నదని మంత్రి సవిత వివరించారు. కార్యక్రమంలో గోరంట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం చాలకురు గ్రామంలో రైతు పరపతి సహకార సంఘం ద్వారా రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సవిత

# భారీగా రక్తదానం చేయండి

### ఎమ్మెల్యే కందికుంట పిలుపు

కదిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం నిర్వహించనున్న రక్తదాన శిబిరానికి భారీగా హాజరై రక్తదానం చేయాలని పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. 18వ తేదీ ఉదయం 8:30 గంటలకు కదిరి మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడి నుంచి ర్యాలీగా పీ.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకుందామని తెలిపారు. అక్కడ ఏర్పాటు చేయనున్న రక్తదాన శిబిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు.

# రైతుల్లో ఉత్సాహం కోసమే బండలాగుడు పోటీలు

◆ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టీకరణ

ఎమ్మిగనూరు (చైతన్యరథం): నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా పట్టణంలో గురువారం ఒంగోలు జాతి వృషభాల బండలాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. పోటీలు నాలుగు రోజుల పాటు నాలుగు విభాగాల్లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రైతు సంబరాలు పేరిట రైతుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు వృషబాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలు తిలకించడానికి భారీగా ప్రజలు తరలివచ్చారు.



# త్వరలో గురుకుల పాఠశాల భవనాల నిర్మాణం

◆మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి స్పష్టీకరణ

మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాల భవనాలను త్వరలో పూర్తిచేయనున్నట్లు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. బీసీ వెల్ఫేర్ ఎండి దేవేందర్‌రెడ్డి, ఎస్ఇ శివకుమార్, ఇఇ రమణారెడ్డి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలసి గురువారం గుండుమల బాలుర గురుకుల పాఠశాల, గుడిబండ బాలికల గురుకుల పాఠశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ, మడకశిర మండలం గుండుమల గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బాలుర, బాలికల గురుకుల పాఠశాలలు మంజూరు చేసి 80 శాతం భవనాలను నిర్మించినట్లు తెలిపారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాలను 5 సంవత్సరాలలో పూర్తి చేయకుండా కాంట్రాక్టర్లను స్థానిక మాజీ ఎమ్మెల్యే మామూళ్లను అడిగి బెదిరించడంతో కాంట్రాక్టర్లు భవనాలను




నిర్మించకుండా వదిలేశారని తెలిపారు.

పేద విద్యార్థులు చదువు కోసం జిల్లా దాటి వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలన్న సదుద్దేశంతో మడకశిర నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలను మంజూరు చేయించి నిర్మించాలని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తే, అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, స్థానిక మాజీ ఎమ్మెల్యే ఒక్కరోజు కూడా గురుకుల భవనాల నిర్మాణం వైపు చూడలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# స్పేడెక్స్ డాకింగ్ విజయవంతం

### ◆ఇస్రో మరో ఘనత



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది.

గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్ఎల్వీ)లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది.

చివరకు గురువారం వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టారు. ఈ క్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్‌ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈ తరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది.

#### నరేంద్ర మోదీ హర్షం

స్పేడెక్స్ డాకింగ్ విజయవంతంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలకు ఇది కీలక మెట్టుగా నిలిచింది" అని ప్రధాని రాసుకొచ్చారు.

### ఏటీఎంలో డబ్బులు జమ చేస్తుండగా..

# దోపిడీ దొంగల కాల్పులు.. ఇద్దరు మృతి

### ◆బీదర్‌లో పట్టపగలే దారుణం

బీదర్: కర్ణాటక రాష్ట్రంలో పట్టపగలే దారి దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎంలో నగదు పెట్టేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించగా.. ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం బీదర్‌లో చోటుచేసుకుంది. బీదర్ కోర్టు సమీపంలోని శివాజీ నగర్ ప్రాంతంలో గల ఓ ఏటీఎంలో నగదు జమ చేస్తుండగా దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. ఏటీఎంలో దాదాపు రూ.93 లక్షల నగదును పెట్టడానికి సెక్యూరిటీ సిబ్బంది వాహనంతో వెళ్లారు. ఇదే సమయంలో బైక్‌పై ముసుగు ధరించి వచ్చిన ఇద్దరు దుండగులు ఏటీఎంలోకి చొరబడి డబ్బును దోచుకోవడానికి ప్రయత్నించారు. డబ్బులు ఇచ్చేయాలంటూ సెక్యూరిటీ సిబ్బందికి గన్ చూపించారు. అయితే దుండగులకు డబ్బులు ఇచ్చేందుకు సెక్యూరిటీ సిబ్బంది నిరాకరించారు.

ఈ సమయంలో దుండగులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఒక్కసారిగా వారితో తెచ్చుకున్న గన్‌తో సెక్యూరిటీ,



బ్యాంక్ సిబ్బందిపై ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. ఈ ఘటనలో ఏటీఎంలో డబ్బు డిపాజిట్ చేసే ఏజెన్సీ ఉద్యోగి గిరి వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా.. గాయపడిన శివకుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరొకరు బుల్లెట్ గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. దుండగుల బీభత్సంపై కేసు నమోదు చేసిన పోలీసులు వారి కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# రాజౌరీలో అంతుచిక్కని మరణాలు!

### ◆దర్యాప్తు కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. జిల్లాలోని బుధాల్ గ్రామంలో గడిచిన నెలన్నర వ్యవధిలో అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 15కు చేరింది. మరో చిన్నారి పరిస్థితి విషమంగా ఉంది. అయితే, ఈ మరణాలకు బ్యాక్టీరియా లేదా వైరస్ కారక సాంక్రమిక వ్యాధులు కారణం కాదని ప్రాథమికంగా తేలినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇక్కడి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం దర్యాప్తు కోసం 11 మందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది.

రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గత డిసెంబర్ 7న సహపంక్తి భోజనం నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఇక్కడ భోజనం చేసిన అనంతరం అస్వస్థతకు గురికాగా.. వారిలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 12న మరో కార్యక్రమంలో విందు ఆరగించిన మరో కుటుంబంలోని తొమ్మిది మంది అనారోగ్యంబారిన పడ్డారు. వారిలో ముగ్గురు చనిపోయారు. జనవరి 12న మూడో ఘటన చోటుచేసుకుంది. ఓ కుటుంబంలోని పది మంది తీవ్ర అస్వస్థతకు గురికాగా.. ఆరుగురు చిన్నారులే. వీరిలో బుధవారం రాత్రి ఓ పదేళ్ల బాలిక చనిపోగా.. 15 ఏళ్ల అబ్బాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇలా గడిచిన నెలన్నర వ్యవధిలోనే మొత్తం 15 మంది చనిపోవడం ఆ గ్రామంలో భయాందోళనలకు కారణమైంది.



#### వైరస్, బ్యాక్టీరియా కాదు..

ఈ అంతుచిక్కని మరణాలకు గల కారణాలను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముమ్మర ప్రయత్నాలు చేసింది. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న అత్యున్నత ల్యాబ్‌లకు పంపించింది. ఎన్ఐవీ (పుణె), ఎన్సీడీసీ (ఢిల్లీ), ఎన్ఐటీఆర్ (లక్నో), డీఆర్డీఈ (గ్వాలియర్)తోపాటు చండీగఢ్, జమ్మూలలో ఉన్న పరిశోధక ల్యాబ్‌లలో పరీక్షించినప్పటికీ వైరస్ లేదా బ్యాక్టీరియా కారకాలు లేవని తేలింది. ఐఐటీఆర్ (టాక్సికాలజీ రీసెర్చ్) నిర్వహించిన విశ్లేషణలో మాత్రం ఆ నమూనాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు గుర్తించింది. దీంతో మరింత అప్రమత్తమైన ప్రభుత్వం అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని వివిధ శాఖలను ఆదేశించింది.

తొలి ఘటన వెలుగు చూసిన మరుసటిరోజే అక్కడి ఆహార, నీటి నమూనాలను సేకరించేందుకు వైద్య బృందాన్ని రంగంలోకి దింపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. సీనియర్ వైద్యులు, పరిశోధకులు తాజా పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుందని జమ్మూ కశ్మీర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ తెలిపారు.



# శ్రీహరికోటలో మూడో లాంచ్‌ప్యాడ్ నిర్మాణం

### ◆8వ వేతన సంఘం ఏర్పాటుకు ఆమోదం

### ◆ కేంద్ర కేబినెట్ నిర్ణయం

### ◆ ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్ (ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3,985 కోట్ల ఖర్చుతో దీనిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే మూడవ లాంచ్‌ప్యాడ్ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు తెలిపారు.

#### 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే.

# బస్తర్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్.. 12 మంది మావోయిస్టుల హతం

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూజారీ కాంకేర్, మారేడుబాక ప్రాంత అడవుల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి ఇరుపక్షాల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ నెలలో ఇది రెండో ఎన్‌కౌంటర్. మూడు జిల్లాలకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), ఐదు బెటాలియన్ల సీఆర్పీఎఫ్, కోబ్రా, సీఆర్పీఎఫ్ 229వ బెటాలియన్ బలగాలు మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టి కాల్పులు జరిపాయి. ఇదే జిల్లాలో ఈనెల 12న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టులతోపాటు ఐదుగురు మావోయిస్టులు మరణించారు.

# కేరళలో పూజారి జీవ సమాధి

### ◆మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు

తిరువనంతపురం: కేరళలోని ఆలయ పూజారి గోపన్ స్వామి ఇటీవల జీవ సమాధి అయ్యారు. అయితే ఆ పూజారి మృతదేహాన్ని గురువారం సమాధి నుంచి పోలీసులు వెలికితీశారు. తిరువనంతపురం జిల్లాలోని నెయ్యటింకర గ్రామంలో ఆ పూజారి సమాధి అయినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. పూజారి జీవ సమాధి అయినట్లు జనవరి 10వ తేదీన పోస్టర్లు వెలిశాయి. దీంతో గ్రామస్తులు ఆ సమాధిపై అనుమానాలు వ్యక్తం చేశారు. గోపన్ స్వామి కోరిక మేరకు సమాధి కట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కానీ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కింద కేసును పోలీసులు నమోదు చేశారు.

ఈనేపథ్యంలో భారీ సంఖ్యలో పోలీసులు ఆ సమాధి వద్దకు వచ్చి దాంట్లో నుంచి శవాన్ని బయటకు తీశారు. కూర్చుని ఉన్న పూజారి దేహాన్ని.. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని వెలికితీయరాదు అని కుటుంబం వేడుకున్నా.. కేరళ హైకోర్టు ఆదేశాల ప్రకారం సమాధి నుంచి పూజారి శవాన్ని బయటకు తీశారు. ఫోరెన్సిక్, వేలిముద్ర నిపుణులు సమాధి వద్దకు చేరుకున్నారు. అనుమానిత మృతి, వ్యక్తుల అదృశ్యం వంటి కేసుల్లో దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టవచ్చు అని జస్టిస్ సీఎస్ దయాస్ తెలిపారు. జనవరి 9వ తేదీ రాత్రి తన తండ్రి జీవ సమాధి అయినట్లు రాజసేనన్ తెలిపారు. ప్రైవేటుగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని, పబ్లిక్‌గా చేయవద్దు అని ఆదేశించినట్లు చెప్పారు.

# పెద్దన్నల పిల్ల పేచీలు!

గాజాలో శాంతి ఒప్పందం కుదరగా.. మరోచోట వివాదం మొదలైంది. ఆ ఒప్పందం కుదిర్చిన ఘనతను దక్కించుకోవడం కోసం ట్రంప్– బైడెన్ల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీనికి ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కూడా తోడయ్యారు. తన ప్రమాణస్వీకారం నాటికి బందీలను విడుదల చేయకపోతే హమాస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్నాళ్ల క్రితం ప్రకటించారు. మరోవైపు నెతన్యాహును కూడా విమర్శించే ఓ వీడియోను ఆయన షేర్ చేశారు. దీంతో ఇరువర్గాలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఇక బైడెన్ కార్యవర్గంలోని ఆంటోనీ బ్లింకెన్ కూడా తరచూ ఇజ్రాయెల్ వెళ్లి చర్చలను ముందుకుతీసుకెళ్లారు.

గాజా మైలేజ్ కోసం ట్రంప్ -బైడెన్ కొట్లాట



ఇజ్రాయెల్–హమాస్ల మధ్య డీల్ కుదిరిన వార్తలు వచ్చిన వెంటనే ట్రంప్ సోషల్మీడియా ట్రూత్లో స్పందించారు. "ఇది చాలా గొప్ప కాల్పుల విరమణ ఒప్పందం. నవంబర్లో నా విజయం ఫలితంగా నా కార్యవర్గం శాంతిని కోరుకుంటుందనే విషయాన్ని ప్రపంచం మొత్తానికి చాటింది. అమెరికన్లు, మిత్రుల భద్రతను కాపాడేందుకు అవసరమైన ఒప్పందాలపై చర్చిస్తామనడానికి ఇది చిహ్నంగా నిలిచింది" అని పేర్కొన్నారు.

మరోవైపు బైడెన్ తన చివరి ప్రసంగం ప్రారంభంలో మాట్లాడుతూ "తాను గత మే నెలలో ప్రస్తావించిన అంశాలు ఈ డీల్లో ఉన్నాయి. వాటిని ఐరాసతో భద్రతామండలి సహా అన్ని దేశాలు అత్యధికంగా ఆమోదించాయి" అని పేర్కొన్నారు. తన కెరీర్లోనే చేసిన కఠినమైన డీల్ ఇదేనని చెప్పారు. కాబోయే అధ్యక్షుడి బృందంతో కూడా సమన్వయం చేసుకొని చర్చలు ముందుకుతీసుకెళ్లాలని తన బృందానికి సూచించినట్లు పేర్కొన్నారు. కానీ, ఈ శాంతిఒప్పందం కుదరడంలో ట్రంప్ పాత్ర లేదని బైడెన్ కొట్టి పారేశారు. ఈ అంశంపై ఓ విలేకరి ప్రశ్నించగా.. 'అది జోకా..?' అంటూ వెటకారంగా స్పందించారు.

మరోవైపు ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కూడా స్పందిస్తూ.. ఈ డీల్ కుదిర్చినందుకు జో బైడెన్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికన్ల భద్రతకు అధ్యక్షుడు అధిక ప్రాధాన్యం ఇస్తారన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు స్పందిస్తూ ట్రంప్, బైడెన్ ఇద్దరికీ ధన్యవాదాలు తెలిపారు. చాలామంది బందీలను విడిపించడంలో కీలకపాత్ర పోషించినందుకు ట్రంప్నకు ప్రత్యేకంగా థాంక్స్ చెప్పారు. అంతకుముందు తాను అధ్యక్షుడు జో బైడెన్తో కూడా మాట్లాడినట్లు వెల్లడించారు.

## ట్రంపు బెదిరింపులు

### ఎదురుదాడికి ట్రూడో సన్నాహాలు



భరించలేని స్థాయిలో టారిఫ్లు విధిస్తానని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రధాని ట్రూడో మరోసారి స్పందించారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవడం లేదని.. అవసరమైతే మాత్రం దానికి ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ రాజధానిలో ఆయన ప్రొవిన్షియల్, టెరిటోరియల్ నాయకులతో సమావేశమై అమెరికా నుంచి పొంచి ఉన్న టారిఫ్ల ముప్పుపై చర్చించారు.

ప్రతిస్పందన విషయంలో ఉన్న ప్రతి అవకాశాన్నీ చర్చించినట్లు ట్రూడో పేర్కొన్నారు. దీనివల్ల వచ్చే భారాన్ని కెనడాలోని అన్ని ప్రాంతాలు సమానంగా పంచుకోవాలని.. ఏదోక ప్రాంతంపై మాత్రమే మోపకూడదని నిర్ణయించుకొన్నట్లు చెప్పారు. అమెరికా నుంచి జరిగే దిగుమతి చేసుకొనే స్టీల్, గాజు ఉత్పత్తులపై, ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్పైనా టారీఫ్లు విధించాలని నిర్ణయించారు.

మరోవైపు అల్బర్టా ప్రావిన్స్ ప్రీమియర్ డేనియల్ స్మిత్ స్పందిస్తూ.. అమెరికాకు చమురు, విద్యుదుత్పత్తి తగ్గిపోతే ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆ ప్రావిన్స్నుంచే అత్యధికంగా చమురు అమెరికాకు ఎగుమతి అవుతుంది. కానీ, ఒంటారియో ప్రీమియర్ మాత్రం దేశం మొత్తం ఒక్కటిగా ట్రంపును ఎదుర్కోవాలని పేర్కొన్నారు.

ఇక అమెరికా– కెనడాలు కీలక వ్యాపార భాగస్వాములు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు అత్యధిక ఎగుమతుల కేంద్రంగా కెనడానే నిలిచింది. నిత్యం 3.6 బిలియన్ డాలర్లు విలువైన వస్తు సేవలు సరిహద్దులు దాటి వెళుతుంటాయి.

ఇప్పటికే కెనడా ప్రభుత్వం సరిహద్దు భద్రతకు బిలియన్ డాలర్లు వెచ్చించాలని నిర్ణయించింది. ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ఈ మొత్తం వినియోగించనుంది. ట్రంప్ సోమవారం అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## భారత్తో బంధం బలపడింది: బైడెన్

దేశీయంగా, అంతర్జాతీయంగా నాలుగేళ్ల పాలనలో సాధించిన విజయాలను వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వం వాస్తవాల చిట్టాను విడుదల చేసింది. బైడెన్ పదవీ కాలం ఈ నెల 20న ముగియనుంది. అదే రోజు అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



ద్వైపాక్షిక సంబంధాల్లో భారత్–అమెరికా సాధించిన పురోగతిని బైడెన్ ప్రభుత్వం ప్రముఖంగా ప్రస్తావించింది. భారత ప్రధాని మోదీతో కలిసి ప్రకటించిన క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ (ఐసీఈటీ) ఒప్పందాన్ని ఆ పత్రంలో ప్రత్యేకంగా పేర్కొంది. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్తో ఏర్పాటు చేసిన క్వాడ్ కూటమిని తన ఘన విజయాల్లో ఒకటిగా పేర్కొంది. ఇండో– పసిఫిక్ ప్రాంతంలో అమెరికా ఆర్థిక, రక్షణ భాగస్వామ్యాలు విస్తరించిన తీరును, దక్షిణ కొరియా, జపాన్, ఆస్ట్రేలియా, ఇండోనేసియా, వియత్నాం, ఫిలిప్పీన్స్, పసిఫిక్ దీవుల దేశాలతో మెరుగుపడిన సంబంధాలను వివరించింది. రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్కు అండగా 50 దేశాల మద్దతు కూడగట్టడాన్ని, మాస్కోపై తీవ్రమైన ఆంక్షలు విధించడాన్ని తన ఘనతలుగా బైడెన్ ప్రభుత్వం అభివర్ణించుకుంది.


**ప్రగతిపథంలోకి అమెరికా..**

తన నాలుగేళ్ల పాలనలో అమెరికా మరింత సుసంపన్నతను సాధించిందని దేశ ప్రజలకు రాసిన లేఖలో బైడెన్ వివరించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టేనాటికి దేశం కరోనా కోరల్లో చిక్కి ఉందని, దేశ ఆర్థిక పరిస్థితి కుదేలై ఉందని తెలిపారు. ఉత్పత్తిరంగం, ఉపాధి రంగం క్షీణించిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఆ కష్టాలన్నింటినీ దేశం అధిగమించి ప్రగతి పథంలో పయనిస్తోందని వివరించారు. అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా సేనల ఉపసంహరణ, 1.66 కోట్ల ఉద్యోగాల సృష్టి, దేశ పౌరులు అందరికీ ఆరోగ్య బీమా, వయోధికులకు తక్కువ ధరకే ఔషధాలు, వస్తూత్పత్తి పరిశ్రమలు దేశానికి తిరిగిరావడం, నేరాల రేటు తగ్గిపోయేలా చేయడం వంటి ఎన్నో విజయాలను తమ ప్రభుత్వం సాధించిందని తెలిపారు.

## అది అదే.. ఇది ఇదే!!

### కాల్పుల విరమణ ఒప్పందం వేళ..

#### గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్



పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్–హమాస్లు ఓ అంగీకారానికి వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో.. ఇజ్రాయెల్ గాజాపై పెద్దఎత్తున విరుచుకుపడింది. ఈ చర్యలతో స్థానికులు భయభ్రాంతులకు గురైనట్లు సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ వెల్లడించింది. దాడిలో పదుల సంఖ్యలో భవనాలు కుప్పకూలగా.. పలువురు గాయపడినట్లు పేర్కొంది. అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడం ద్వారా హమాస్ మధ్య ఆసియాలో యుద్ధానికి బీజం వేసింది. హమాస్కు మద్దతుగా హిజ్బుల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేలమంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరుపక్షాలతో చర్చలు జరుపుతూ వచ్చాయి.

ఈ ఒప్పందానికి అమెరికా మొదటినుంచీ మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. ఎట్టకేలకు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసాయిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తికావచ్చని భావిస్తున్నారు. ఈ ఒప్పందం ఆదివారంనుంచి అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్థానీ ప్రకటించారు.

## నేనేమీ నవాజ్ షరీఫ్ను కాను: ఇమ్రాన్

సైన్యంతో ఒప్పందం కుదుర్చుకుని జైలునుంచి బయటకు వచ్చేందుకు తానేమీ నవాజ్ షరీఫ్ను కాదంటూ పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ వ్యాఖ్యానించారు. ఎటువంటి వ్యూహాలు పన్నినా.. సైన్యంతో అంగీకారానికి వచ్చే ప్రసక్తే లేదన్నారు. తాను పాకిస్థాన్లోనే నివసించానని. ఇక్కడే కన్నుమూస్తానని మరోసారి స్పష్టం చేశారు. జైళ్లలో ఉన్న పీటీఐ కార్యకర్తలపట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నాయంటూ సైన్యం, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పీటీఐ పార్టీకి, సైనిక మద్దతుగల షెహబాజ్ షరీఫ్ సర్కారుకు మధ్య 'సయోధ్య' చర్చలు జరుగుతున్నవేళ ఆయన ఈమేరకు ట్వీట్ చేశారు.



"పాకిస్థాన్లో రాజకీయ ఖైదీలపట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్నారు. సైనిక కస్టడీలో ఉన్న మా పార్టీ కార్యకర్తలను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. నేను కూడా వేధింపులకు గురయ్యాను. మా పార్టీని అణచివేసే క్రమంలో మొత్తం వ్యవస్థనే ఉల్లంఘించారు. వ్యవహారంపై సుప్రీం కోర్టు, ఇతర న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ.. విచారణకు అనుమతి లభించలేదు. దీంతో అంతర్జాతీయ వేదికలపై గొంతు వినిపించడం తప్ప వేరే మార్గం లేకుండా పోయింది. ఉల్లంఘనల విషయంలో చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంస్థలకు లేఖలు రాస్తా" అని ఇమ్రాన్ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత దారుణంగా మారిందని విమర్శించారు. విదేశీ పెట్టుబడులు కనిష్టస్థాయికి చేరుకున్నాయని, ఇక్కడి కంపెనీలు దుబాయ్కి తరలిపోతున్నాయని ఆరోపించారు. వృద్ధిరేటు మందగించడంతో నిరుద్యోగం పెరుగుతోందన్నారు. చట్టబద్ధ పాలనలేని దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని ఎప్పటికీ సాధించలేమని వ్యాఖ్యానించారు.

వివిధ కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. మరోవైపు.. పాకిస్థాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్పైనా అనేక కేసులున్నాయి. ఆయన రెండుసార్లు దేశాన్ని వీడి.. తిరిగొచ్చారు. చివరిసారి నాలుగేళ్లపాటు లండన్లో తలదాచుకున్నారు. 2023లో స్వదేశానికి తిరిగొచ్చారు. పాక్ సైన్యంతో లోపాయికారీ ఒప్పందం వల్లే నవాజ్ స్వదేశానికి వచ్చినట్లు వాదనలు ఉన్నాయి.

# బీసీసీఐ 'స్మిత్ ప్రయోగం'?

టెస్ట్ జట్టు కెప్టెన్ ఎంపికలో బీసీసీఐ దూకుడుగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. గతంలో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు అనుసరించిన విధానాన్నే బీసీసీఐ కూడా ఫాలో అవనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో టీమిండియా టెస్ట్ జట్టు కెప్టెన్‌గా యువ బ్యాటర్ యశస్వి జైశ్వాల్ పేరు అనూహ్యంగా తెరమీదకు వచ్చింది.

ఇటీవలి ఆస్ట్రేలియా సిరీస్‌తోనే ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు కెరీర్ కూడా ముగుస్తుందని జోరుగా ప్రచారం జరిగింది. కానీ రోహిత్ అక్కడ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించలేదు. మరి కొంతకాలం టెస్టుల్లో కొనసాగుతానని చెప్పాడు. అయితే టెస్టు కెరీర్‌ను రోహిత్ మరీ ఎక్కువ కాలం కొనసాగించే అవకాశాలైతే కనిపించడం లేదు. 38వ పడికి చేరువ అవుతున్న రోహిత్.. ఈ ఏడాది ఏదో ఒక సమయంలో టెస్టులకు వీడ్కోలు చెప్పడం ఖాయం. అతడి వారసుడు ఎవరవుతారన్న ప్రశ్నకు కొత్తగా వినిపిస్తున్న పేరు.. యశస్వి జైస్వాల్. ఈ యువ ఓపెనర్‌ను కెప్టెన్‌ను చేసే విషయంలో బీసీసీఐ 'స్మిత్ ప్రయోగాన్ని' అనుసరించనున్నట్లుగా కనిపిస్తోంది. రోహిత్ తర్వాత టెస్టు కెప్టెన్ ఎవరు అనే ప్రశ్నకు నెల ముందు జస్‌ప్రీత్ బుమ్రా పేరే ప్రధానంగా వినిపించింది. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ అందుబాటులో లేని తొలి మ్యాచ్‌కు నాయకత్వం వహించి న బుమ్రా జట్టుకు ఘనవిజయాన్నందించి సారథిగా తనేంటో రుజువు చేసుకున్నాడు. అతను ప్రస్తుతం జట్టుకు వైస్ కెప్టెన్ కూడా. కానీ బుమ్రాను కొన్నేళ్ల నుంచి ఫిట్‌నెస్ సమస్యలు వెంటాడుతున్నాయి. మధ్యలో ఏడాదిన్నర పాటు జట్టుకు దూరమయ్యాడు. పునరాగమనం తర్వాత కూడా ఎక్కువ పని భారాన్ని తీసుకునే స్థితిలో లేడు.

ఆస్ట్రేలియా సిరీస్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌లు ఆడేసరికి వెన్నుగాయం తిరగబెట్టింది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరమయ్యే స్థితిలో ఉన్నాడు. బుమ్రా వయసిప్పుడు 31 ఏళ్లు. ఈ వయసులో, ఫిటినెస్ సమస్యలతో కెరీర్‌ను ఎంతమేర కొనసాగించగలడనే సందేహాలున్నాయి. ఈ నేపథ్యంలో కెప్టెన్‌గా వేరే ప్రత్యామ్నాయాలు చూడాల్సి వస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్‌పై జరిగిన సమీక్ష సమావేశంలో బుమ్రాని టెస్ట్ జట్టు కెప్టెన్‌గా చేసే విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదని వార్తలు వచ్చాయి. మరి రోహిత్ వారసుడెవరు అనే ప్రశ్నకు యశస్వి పేరును కోచ్ గౌతమ్ గంభీర్ ప్రస్తావించినట్లు సమాచారం.

జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం రిషభ్ పంత్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే రిషభ్ బ్యాటింగ్ ఎలా ఉంటుందో తెలిసిందే. మరీ దూకుడుగా ఆడతాడు, బాధ్యతారాహిత్యంగా షాట్లు ఆడతాడనే విమర్శలున్నాయి. కెప్టెన్ అయ్యాక కూడా అలాగే అడితే కష్టం. అలా అని కెప్టెన్సీ కోసం సహజ శైలి మార్చుకున్నా ఇబ్బందే. టెస్టు జట్టులో సారథిగా ఎంపిక కాగల నైపుణ్యం, నిలకడ ఉన్న ఆటగాళ్లు ఇంకెవరూ కనిపించని నేపథ్యంతో యశస్వి జైస్వాలే సరైన ఎంపిక అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### టెస్ట్ జట్టు కెప్టెన్‌గా యశస్వి!?



ప్రస్తుతం యశస్వి జైస్వాల్ వయసు 23 ఏళ్ళ మాత్రమే. అతను ఇప్పటిదాకా 19 టెస్టులే ఆడాడు. ఇంత తక్కువ అనుభవంతో, చిన్న వయసులో టెస్టు జట్టుకు కెప్టెన్ కావడమేంటి అనే ప్రశ్న తలెత్తడం ఖాయం. కానీ ఇలా తక్కువ వయసులో కెప్టెన్లయి గొప్పగా విజయవంతమైన ఆటగాళ్లున్నారు.

దక్షిణాఫ్రికా దిగ్గజ ఆటగాడు గ్రేమ్ స్మిత్ ఈ విషయంలో స్ఫూర్తిగా నిలుస్తాడు. అతను 22 ఏళ్లకే కెప్టెన్ అయ్యాడు. 18 టెస్టుల అనుభవంతోనే అతడిని క్రికెట్ దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా ఎంపిక చేసింది. 2000 నాటి మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంతో దక్షిణాఫ్రికా క్రికెట్ కుదేలైపోయింది. కెప్టెన్ హాన్సీ క్రానే ఆ కుంభకోణంలో చిక్కుకోవడంతో షాన్ పోలాక్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించి రెండేళ్లు నెట్టుకొచ్చింది. అతడి స్థానంలో కొత్త కెప్టెన్‌ను నియమించాల్సిన స్థితిలో సరైన ప్రత్యామ్నాయం కనిపించలేదు. ఈ క్రమంలోనే స్మిత్ తెరపైకి వచ్చాడు. ఓపెనర్‌గా సత్తా చాటుకోవడంతో వయసు. అనుభవం చూడకుండా అతణ్ని సారథిని చేశారు. ఈ ప్రయోగం గొప్ప ఫలితాన్నిచ్చింది స్మిత్ బ్యాటర్‌గా ఇంకా ఎదగటమే కాకుండా జట్టునూ గొప్పగా నడిపించాడు. టెస్టులు, వన్డేల్లో దక్షిణాఫ్రికాను బలమైన శక్తిగా తీర్చిదిద్దాడు. స్మిత్ ఏకంగా 109 టెస్టుల్లో జట్టుకు నాయకత్వం వహించి 53 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికాకు విజయాలందించాడు. చివరగా అతను నాయకత్వం వహించిన 12 విదేశీ సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా ఒక్కటి కూడా ఓడిపోలేదు.

మరోవైపు ఆస్ట్రేలియా సైతం 2015లో 25 ఏళ్ల స్టీవ్ స్మిత్‌ను సారథిని చేసి మంచి ఫలితాలు రాబట్టింది. మైకేల్ క్లార్క్ తర్వాత ఎవరనే ప్రశ్నకు తన అద్భుత బ్యాటింగ్ నైపుణ్యాలతో సమాధానంగా తానున్నానంటూ స్మిత్ తెరమీదకు వచ్చాడు. లిచాడు. క్లార్క్ రిటైరవ్వకముందే అతను అందుబాటులో లేనప్పుడు కొన్ని మ్యాచ్‌లకు తాత్కాలిక సారథిగా వ్యవహరించి సత్తా చాటుకున్న అతను.. తర్వాత పూర్తి స్థాయి కెప్టెన్ అయ్యాడు. స్మిత్ సారథ్యంలో ఆస్ట్రేలియా 38 టెస్టులాడి 21 విజయాలు సాధించింది. ఆ సమయంలో బ్యాటర్‌గా కూడా స్టీవ్ గొప్ప ప్రదర్శన చేశాడు. 66.67 సగటుతో 3,867 పరుగులు చేశాడు. అందులో 15 శతకాలుండడం విశేషం. స్మిత్ ఇంకా చాన్నాళ్లు కెప్టెన్‌గా కొనసాగేవాడు కానీ.. 2018 బాల్ టాంపరింగ్ కుంభకోణం అతడి కెప్టెన్సీకి ముగింపు పలికింది.

ఇక భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సైతం 25 ఏళ్లకే కెప్టెన్ అయ్యాడు. కానీ అప్పటికే అతడికి చాలా అనుభవం వచ్చేసింది నాలుగైదేళ్లు అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. 30కి పైగా టెస్టుల తర్వాతే సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కోహ్లితో పోలిస్తే యశస్వి వయసు, అనుభవం రెండూ తక్కువే. కెప్టెన్సీ అందుకునే సమయానికే కోహ్లి సూపర్ స్టార్, కానీ యశస్వి వర్ధమాన ఆటగాడు. అయితే అతడి ఏకాగ్రత, పట్టుదల ఎలాంటిదో ఇప్పటికే పలుమార్లు రుజువయింది. ఎన్నో కష్టాలకు ఓర్చి అతను అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదిగాడు. జట్టులోకి వచ్చాక అతడికి ఆట తప్ప ఇంకే ధ్యాస ఉన్నట్లు కనిపించటంలేదు. నిలకడగా రాణిస్తూ మూడు ఫార్మాట్లలో కీలక ఆటగాడిగా ఎదుగుతున్నాడు. టెస్టులకు అవసరమైన ఓపిక ఉంది. కాబట్టి అతణ్ని కెప్టెన్‌ను చేస్తే గ్రేమ్ స్మిత్ తరహాలో బ్యాటర్‌గా, కెప్టెన్‌గా గొప్ప పేరు సంపాదించగలడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి బీసీసీఐ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

## ఢిల్లీ రంజీ జట్టు కెప్టెన్‌గా పంత్

ఈ నెల 23 నుంచి గ్రూప్ స్టేజ్ రంజీ మ్యాచ్‌లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఫామ్ విషయంలో ఇప్పటికే దేశవాళీ క్రికెట్లో ఆడాలని ఆటగాళ్లకు బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. సరైన కారణాలతో అనుమతి తీసుకున్న క్రికెటర్లు మినహా.. మిగిలిన ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని బోర్డు తేల్చి చెప్పింది. జాతీయ



జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న స్టార్ క్రికెటర్లు ఈసారి రంజీల్లో భాగమవుతున్నారనే వార్తలతో ఈ ఏడాది రంజీ సీజన్ మరింత ప్రత్యేకంగా మారింది. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, నితీష్.. ఇలా యువ క్రికెటర్లు బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఢిల్లీ క్రికెట్ సంఘం (డీడీసీఏ) నుంచి కీలక సమాచారం వచ్చింది. రంజీ ట్రోఫీలో సౌరాష్ట్రతో మ్యాచ్‌కు రిషబ్ పంత్ నాయకత్వం వహిస్తాడని ఢిల్లీ క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. తమ జట్టును ఈ నెల 17న ప్రకటిస్తామని డీడీసీఏ కార్యదర్శి అశోక్ శర్మ వెల్లడించాడు. చివరిసారిగా 2017-18 సీజన్‌లో విదర్భతో జరిగిన మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడాడు. సెలక్షన్ మీటింగ్ 17వ తేదీ మధ్యాహ్నం జరగనుంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. అయితే, అతడు అడతాడని మేం భావిస్తున్నామని అశోక్ తెలిపారు. ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్‌కు ఎంపికైనందుకు హర్షిత్ రాణా రంజీ జట్టుకు దూరమయ్యాడని చెప్పాడు. ఇప్పటికే ప్రాబబుల్స్ లో చోటు కల్పించిన విరాట్ కోహ్లి ఆడతాడా? లేదా? అనేది శుక్రవారం తేలిపోనుంది.

### రోహిత్, కోహ్లి ఆడతారా?

రోహిత్ కూడా స్పందించలేదా? మరోవైపు ముంబయి తరపున రంజీ బరిలోకి దిగేందుకు భారత కెప్టెన్ రోహిత్ సిద్ధంగా ఉన్నాడని తొలుత వార్తలు వచ్చాయి. కానీ, ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని ముంబయి క్రికెట్ సంఘం పేర్కొనడం ఇప్పుడు కొత్త చర్చకు తెరదీసింది. తమ జట్టును ఈ నెల 20న ప్రకటిస్తామని ముంబయి క్రికెట్ సంఘం వెల్లడించింది. ఆ సమయానికి రోహిత్ తన అభిప్రాయాన్ని చెబుతాడని ఆశిస్తున్నట్లు తెలిపింది. మంగళవారం ముంబయి రంజీ జట్టుతో కలిసి రోహిత్ ప్రాక్టీస్ చేసినప్పటికీ ఈ ట్రోఫీలో అతను ఆడటంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీసీసీఐ మాత్రం ప్రతి ఒక్కరూ దేశవాళీ క్రికెట్ ఆడాలని గట్టిగా చెబుతోంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లి, రోహిత్ తమ సంసిద్ధతను తెలియజేయకపోతే భవిష్యత్తులో బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఆసీస్ పర్యటనలో ఘోర పరాభవం నేపథ్యంతోపాటు వచ్చే నెలలో ఛాంపియన్స్ ట్రోఫీ ఉండటంతో ఫామ్ అందుకోవడానికి దేశవాళీ క్రికెట్‌ను వినియోగించుకోవాలని పలువురు మాజీ క్రికెటర్లు సూచించారు. ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పేలవ ప్రదర్శనతో కెప్టెన్ రోహిత్, కోహ్లి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జట్టులోని ఆటగాళ్లందరూ దేశవాళీ మ్యాచ్‌ల్లో ఆడాలని ప్రధాన కోచ్ గంభీర్ తో పాటు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి తదితర మాజీ ఆటగాళ్లు సూచించిన సంగతి తెలిసిందే.

## టీమిండియా జట్టుకు అదనంగా బ్యాటింగ్ కోచ్?

- పరిశీలనలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ పీటర్సన్



భారత జట్టుకు కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించే దిశగా బీసీసీఐ అడుగులు వేస్తోందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. జట్టు ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీలంకతో వన్డే సిరీస్, న్యూజిలాండ్, ఆసీస్ జట్లతో టెస్టు సిరీస్‌లను భారత్ కోల్పోయింది. బౌలింగ్లో జస్‌ప్రీత్ బుమ్రా రాణించినా.. మిగతా బౌలర్ల నుంచి పెద్దగా సహకారం దక్కలేదు. మరోవైపు బ్యాటింగ్ విభాగం తీవ్రంగా నిరాశ పరుస్తోంది. దీంతో పలు మార్పులు చేయాలని బోర్డు భావిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీసుల్లో బ్యాటింగ్ విభాగం ఘోరంగా విఫలమైంది. ప్రత్యర్థి బౌలింగ్‌ను కాచుకోవడంలో సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లి ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు అదనంగా బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలని బీసీసీఐ భావిస్తోందనే వార్తలు వచ్చాయి. ఇందు కోసం ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలపై కెవిన్ పీటర్సన్ స్పందించాడు. టీమ్ ఇండియాతో పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించాడు. సోషల్ మీడియాలో ఓ పోస్టుకు స్పందిస్తూ "నేను అందుబాటులో ఉన్నా' అనే అర్థంలో సమాధానం ఇచ్చాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పీటర్సన్ ప్రస్తుతం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. భారత జట్టుతో కెవిన్ పీటర్సన్‌కు మంచి అనుబంధమే ఉంది. గతంలో ఐపీఎల్‌లో ఆడిన పీటర్సన్ ప్రస్తుతం ఈ టోర్నీకి వ్యాఖ్యాతగానూ కొనసాగుతున్నాడు. కెరీర్లో ఇప్పటివరకు 104 టెస్టులు ఆడిన కెవిన్ 8వేలకు పైగా పరుగులు చేశాడు. ఇందులో 23 సెంచరీలు ఉన్నాయి. 136 వన్డేలు ఆడిన అతడు 40.73 సగటుతో 4,440 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లోనూ రాణించాడు. మొత్తం 37 మ్యాచ్లు ఆడిన కెవిన్ 1,176 పరుగులు చేశాడు. క్రికెట్లో మెరుగైన గణాంకాలు ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు కోచింగ్ అనుభవం లేకపోవడం మైనస్‌గా మారే అవకాశం లేకపోలేదు.

గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తనకు బాగా పరిచయం ఉన్న వారినే సహాయక సిబ్బందిగా పెట్టుకొన్నాడు. ఆసిస్టెంట్ కోచ్‌లుగా భారత మాజీ క్రికెటర్ అభిషేక్ నాయర్ తోపాటు టెన్ డెస్చటేను ఎంచుకున్నాడు. బౌలింగ్ కోచ్‌గా ఉన్న మోర్నీ మోర్కెల్ దక్షిణాఫ్రికా మాజీ పేసర్. గంభీర్ స్వతహాగా బ్యాటర్ కావడంతో ప్రత్యేకంగా బ్యాటింగ్ కోచ్‌ను నియమించుకోలేదు. అతడికంటే ముందు కోచ్‌లుగా బాధ్యతలు నిర్వర్తించిన అనిల్ కుంబ్లే, రవిశాస్త్రి, రాహుల్ ద్రవిడ్ హయాంలో బ్యాటింగ్ కోచ్ కూడా జట్టుతోపాటు ఉండేవాడు. ఇప్పుడు మళ్లీ ఆ పదవిని భర్తీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

మరో పక్క బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ పనితీరుపై బోర్డు పెద్దలు అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. ఈ నెల 11న జరిగిన ఏజీఎం మీటింగ్‌లో ఈ విషయంపై చర్చించారని.. కోచింగ్ స్టాఫ్‌లో మార్పులు తప్పనిసరి అని సమాచారం. కివీస్, ఆసీస్ సిరీస్‌ల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుబ్‌మన్ గిల్ దారుణంగా విఫలమయ్యారు. కోహ్లి అయితే ఒకే మాదిరిగా వరుసగా 8 ఇన్నింగ్స్‌లో ఔట్ అయ్యాడు. ఆఫ్ స్టంప్ ఆవలి బంతుల్ని వేటాడి వికెట్ పారేసుకున్నాడు. ఈ నేపథ్యంలో అతడితో పాటు ఇతర బ్యాటర్ల టెక్నిక్‌ను సరిజేయడంలో కోచింగ్ స్టాఫ్ నిర్లక్ష్యంపై బోర్డు పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.


## టీమిండియా క్రికెటర్లకు మళ్లీ యోయో టెస్ట్?

టీమిండియా క్రికెటర్లకు అత్యంత కఠినమైన యోయో టెస్ట్ విధానం తీసుకురావాలని బీసీసీఐ యోచిస్తోంది. భారత క్రికెట్ జట్టులో ఒకప్పుడు యోయో టెస్టుతో ఆటగాళ్ల ఫిట్‌నెస్ స్థాయిని నిర్ధారించేవారు. విరాట్ కోహ్లి కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటించారు. అయితే, కఠినమైన పరీక్షతో ప్లేయర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే వ్యాఖ్యలు రావడంతో బీసీసీఐ దానిని పక్కన పెట్టేసింది. క్రికెటర్ల ఫిట్‌నెస్ ఇప్పుడు అత్యంత కీలకంగా మారడంతో ఆ నిబంధన మళ్లీ ప్రవేశపెట్టేందుకు బీసీసీఐ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాభవంతో ఇప్పటికే పలు మార్పులకు శ్రీకారం చుట్టిన బీసీసీఐ.. ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలోనూ కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. వివిధ సిరీస్‌లకు జట్టును ప్రకటించే సమయంలో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కొలిచేందుకు 'యో యో' టెస్టు నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచనలు వచ్చాయని వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ వర్గాల సమాచారం మేరకు.. ఇప్పటివరకు క్రికెటర్లు ఎక్కువ మ్యాచ్‌లు అడుతూ ఉండటం వల్ల బోర్డు ఉదాసీనంగా వ్యవహరించింది. ఇప్పుడు పలువురు ఆటగాళ్లు తరచూ గాయాలపాలు కావడం కూడా ఇబ్బందికి గురి చేసే అంశంగా మారింది. ఫిట్‌నెస్ విషయాన్ని కొందరు తేలిగ్గా తీసుకుంటున్నారు. అందుకే ఫిట్‌నెస్ స్థాయిని నిర్దేశించేందుకు అవసరమైన టెస్టును మళ్లీ తీసుకురావాలని బోర్డు భావిస్తోంది.





# బాలయ్యను మెప్పించిన 'లైలా'!

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'లైలా' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాలో లేడీ గెటప్‌లో విశ్వక్ కనిపిస్తుండటంతో ఈ మూవీ ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుంటుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక సినిమా టీజర్‌ను రిలీజ్ చేసి ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. అయితే, ఈ చిత్ర టీజర్‌ను అందరికంటే ముందు నందమూరి బాలకృష్ణ వీక్షించి ఎంజాయ్ చేశారు. బాలయ్య నటించిన 'డాకు మహారాజ్' చిత్రం బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ మూవీగా నిలవడంతో చిత్ర యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సెలబ్రేషన్స్‌లో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే విశ్వక్ తన 'లైలా' టీజర్‌ను బాలయ్యకు చూపెట్టగా.. అది చూసిన బాలయ్య తెగ ఎంజాయ్ చేశాడు. అంతేగాక అద్భుతంగా ఉందంటూ విశ్వక్‌కు చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను లైలా మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో, లైలా టీజర్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. కాగా, ఈ టీజర్‌ను శుక్రవారం రిలీజ్




చేయబోతున్నట్టు చిత్ర యూనిట్ ఇప్పటికే వెల్లడించింది. ఇక ఈ సినిమాలో ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా రామ్ నారాయణ్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. లియోన్ జేమ్స్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చారు.



## ఇండియన్ - 3పైనే దృష్టి

పాన్ ఇండియా లెవెల్లో తమదైన ముద్ర వేసుకున్న టాప్ మోస్ట్ దర్శకులలో శంకర్ అంటే తెలియని వారుండరు. భారీ సినిమాలు, సోషల్ మెసేజ్‌లతో శంకర్ తనదైన సినిమాలు అందించారు. అయితే ఇప్పుడు తన సినిమాలు అనుకున్న రేంజ్‌లో హిట్ కావడం లేదు. రీసెంట్‌గానే వచ్చిన చిత్రం "గేమ్ ఛేంజర్" కూడా చాలా నెగిటివిటీ చూడాల్సి వచ్చింది. అయితే ఈ సినిమా తర్వాత శంకర్‌నుంచి రానున్న మరో సినిమానే "ఇండియన్ 3". ఇది కూడా పార్ట్ 2 సక్సెస్ కాలేదు. కానీ పార్ట్ –3ని తెస్తున్నారు. అయితే దీనిపై శంకర్ చేసిన కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తన నెక్ట్స్ పని ఇండియన్ –3కి చేయాల్సి ఉందని, ఆ సినిమా షూటింగ్ దాదాపు అయిపోయింది, మేజర్‌గా వీఎఫ్ఎక్స్ పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అలాగే ఇదంతా అయ్యేసరికి మరో 6 నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత థియేటర్స్‌లో రిలీజ్‌కి తీసుకొస్తామని శంకర్ క్లారిటీ ఇచ్చారు. దీనితో తన కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి.

## ఎవరెలా అనుకున్నా ఫరవాలేదు..

కరోనా మహమ్మారి వేళ కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసి గొప్ప మనసు చాటుకున్న నటుడు సోనూసూద్, కొవిడ్ సమయంలో తాను చేసిన సాయాన్ని ప్రచారం చేసుకోవడం కోసం పీఆర్ టీమును ఏర్పాటు చేసుకున్నారంటూ కొందరు విమర్శించారు. తాజాగా వాటిపై ఆయన స్పందించారు. "ఎవరు ఎలా అనుకున్నా ఫర్వాలేదు. ఆ సమయంలో నాతోపాటు చాలామంది సాయం చేశారు. నేను సాయం చేసినట్టు కనీసం ఇన్‌స్టా పోస్ట్ కూడా పెట్టలేదు. నేను ఆ సమయంలో ఎక్స్‌లో మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాను. అది కూడా ఎవరైనా ట్యాగ్ చేసి




సాయం కోరితే వాళ్లకు రిప్లై ఇవ్వడానికి మాత్రమే ఉపయోగించా" అని చెప్పారు. సాయం పొందిన తర్వాత కొందరు ఆ పోస్టులు డిలీట్ చేయడంపై స్పందిస్తూ.. "నేను సాయం చేసిన తర్వాత వాళ్లకు చాలా ఫోన్‌కాల్స్ వచ్చేవి. నా ఫోన్ నంబర్ చెప్పాలని ఎంతోమంది వాళ్లను సంప్రదించేవారు. అందుకే పోస్టులు డిలీట్ చేశారు. ఒకవేళ అది పేక్ పోస్టు అయితే.. ఆ ఖాతాలు కూడా డిలీట్ చేసేవారు కదా?" అని అన్నారు.

సోనూసూద్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫతేహ్' ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో జాక్వెలైన్ ఫెర్నాండెజ్ మునుపెన్నడూ చేయని యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకులను అలరించారు. సైబర్ మాఫియా కథ ఆధారంగా చిత్రీకరించిన సినిమాలో నసీరుద్దీన్ షా, విజయ్‌రాజ్ కీలక పాత్రల్లో కనిపించారు. జీ స్టూడియోస్, శక్తి సాగర్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి.

## 'పట్టుదల'తో వస్తున్న అజిత్

కోలీవుడ్ స్టార్ హీరోస్‌లో ఒకరైన నటుడు అజిత్ కుమార్ హీరోగా త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న అవైటెడ్ చిత్రం "విడా ముయర్చి". అయితే అజిత్‌నుంచి ఎంతో కాలంగా తెరకెక్కిస్తున్న సినిమా పలుమార్లు వాయిదా పడింది. దర్శకుడు మగిళ్ తిరుమనేని తెరకెక్కించిన ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాలో అజిత్ చాలా రిస్కీ స్టంట్స్‌ని కూడా చేశారు. అయితే ఇన్ని రోజులు తమిళ్ వెర్షన్ వరకు మాత్రమే మేకర్స్ పరిమితం చేయగా. ఇపుడు ఫైనల్‌గా తెలుగు వెర్షన్‌ని కూడా కన్ఫర్మ్ చేశారు. ఇలా తెలుగులో "పట్టుదల" అనే టైటిల్‌ని కన్ఫర్మ్ చేసి తమిళ్‌తో పాటుగా తెలుగు ట్రైలర్‌ని కూడా విడుదల చేస్తున్నారు. మరి తెలుగులో ఈ సినిమాకి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.



## మమిత లీడ్‌రోల్‌లో

# 'డియర్ కృష్ణ'

గత ఏడాది "ప్రేమలు" సినిమాతో సంచలనం సృష్టించిన హీరోయిన్ మమిత బైజు.. తరువాత తెలుగు ఆడియెన్స్‌కీ సుపరిచితమైంది. అయితే పీఎన్‌బీ సినిమాస్ బ్యానర్‌పై రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'డియర్ కృష్ణ'. అక్షయ్ హీరోగా నటించగా.. మమిత బైజు సహా ఐశ్వర్య ఫీమేల్ లీడ్‌లో నటించారు.అయితే ఈ సినిమా ట్రైలర్‌ను తాజాగా రైటర్ అండ్ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, హీరో శ్రీకాంత్ చేతులమీదుగా విడుదల చేశారు. దినేష్‌బాబు డైలాగ్స్, స్క్రీన్‌ప్లే మరియు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. "డియర్ కృష్ణ" ట్రైలర్ బాగుందన్నారు. ట్రైలర్‌లో ప్రతి షాట్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుందన్నారు. ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమతా బైజు హీరోయిన్‌గా నటించడంతో మంచి అంచనాలు ఏర్పడ్డాయన్నారు. సినిమా కచ్చితంగా ఘన విజయం సాధించాలని దర్శక నిర్మాతలకు శుభాకాంక్షలు" తెలిపారు. నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. "డియర్ కృష్ణ" ట్రైలర్ బాగుందని, వినూత్నమైన కథతో వస్తున్న సినిమాకు వినూత్నరీతిలో ప్రమోషన్స్ చేయడం నచ్చిందన్నారు. రియల్ ఇన్స్యూరెన్స్ ఆధారంగా ఈ చిత్రాన్ని తలకెక్కించడం మెచ్చుకోదగ్గ విషయమన్నారు. ఈ చిత్రం మలయాళం, తెలుగులో ఒకేసారి విడుదల చేస్తున్నారని ఇలాంటి చిత్రాలు మరెన్నో చేయాలని చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వహిందూ పరిశత్ వాళ్లు కూడా ట్రైలర్ చూసీ మేకర్స్‌ను కొనియాడరు. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయని, కచ్చితంగా'డియర్ కృష్ణ' చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేస్తారన్నారు. కథాకథనాలలో మాత్రమే కాకుండా, ప్రచార కార్యక్రమాల్లోనూ కొత్తదనాన్ని చూపిస్తోందీ టీమ్. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్‌ను ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ.10000 క్యాష్ బ్యాక్ కింద బహుమతిగా అందించనున్నట్టు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ ప్రక్రియను వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రంపై మంచి అంచనాలు న్నాయి. శ్రీకృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్ సంఘటనను ప్రేరణగా తీసుకొని చిత్రాన్ని రూపొందించారు. నిర్మాణంతర పనులు పూర్తి చేసుకున్న డియర్ కృష్ణ జనవరి 24న ప్రేక్షకుల ముందుకొస్తుంది.

